


# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక

APUWJ 70 — ఏడు దశాబ్దాల జర్నలిస్టు ఉద్యమం — పత్రికా స్వేచ్ఛ • హక్కులు • సంక్షేమం — 1957 - 2026

సంపుటి: 3  సంచిక: 295  పేజీలు: 8  సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి  ప్రచురణ: గుంటూరు  మంగళవారం, 18 ఆగష్టు 2026  వెల: 2 రూ/-  RNI No: APTEL/2023/88990

VOLUME: 3  ISSUE: 295  PAGES: 8  EDITOR: ROLLA RAGHUNATH REDDY  PUBLISHED: GUNTUR  TUESDAY, 18 AUGUST 2026  PRICE: 2 Rs/-  BHARATH PRATHINIDHI


# ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు

- ప్రాజెక్టులకు వచ్చే నీళ్లు కూడా తగ్గిపోయాయి
- సాగు,తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి
- నీటిని పొదుపుగా వాడుకోవడం అవసరం
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ప్రకటన



అమరావతి: ఎల్‌నినో ప్రభావంతో ఎక్కడ చూసినా తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈసారి ప్రాజెక్టులకు వచ్చే నీళ్లు కూడా తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పైనుంచి నీళు రాకుంటే శ్రీశైలం, నాగార్జున సాగర్‌పై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. ముందుజాగ్రత్త వహించి నీటిని పొదుపుగా వాడి పలు ప్రాజెక్టుల్లో నీరు నిల్వ చేసుకున్నామన్నారు. ప్రస్తుతం పెద్ద ప్రాజెక్టుల్లో 586 టీఎంసీల నీళ్లు ఉన్నాయని తెలిపారు. గోదావరి డెల్టా తప్ప ఎక్కడ వరిపంట వేసినా ఇబ్బందులు వస్తాయి. నీళ్లు లేక పంటలు ఎండిపోయే పరిస్థితులు రావొచ్చు. నీటి విడుదలలో తాగునీటికి, పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. కర్నూలు జిల్లాలో ఈసారి ఉల్లి సాగు తగ్గవచ్చు. నీటిని తక్కువగా తీసుకునే పంటలను ప్రోత్సహిస్తున్నాం. ఎమ్మెల్యేలు, మంత్రులు వారి ప్రాంతాల్లో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలి. రైతుల నుంచి వచ్చే పంటలబీమా దరఖాస్తులు పెరిగాయి. పంటలబీమాలో దేశంలోనే ఐదో స్థానంలో ఉండటం మనకు గర్వకారణం'అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సాధారణ వర్షపాతం కంటే తీవ్రమైన లోటు కనిపిస్తోందని చెప్పారు. సోమవారం అసెంబ్లీలో ఎల్‌నినోపై చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అసెంబ్లీ వేదికగా ఎల్‌నినో విషయమై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కావేరి జలాల విషయంలో తమిళనాడు-కర్ణాటక మధ్య జరుగుతున్న వివాదంలో సుప్రీం కూడా జోక్యం చేసుకుందని తెలిపారు. 'గ్రామాల మధ్య, రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య కూడా నీటి సమస్యలు వస్తున్నాయి. 2026 జూన్-డిసెంబర్ వరకు 867 మిల్లీ మీటర్ల వర్షపాతం పడాల్సి ఉంటే.. కేవలం 557 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదవుతుందని ఓ అంచనా. ఈ ఏడాది అన్ని జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కానుంది. కొన్ని జిల్లాల్లో జులై నెలలో 68 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఆగస్టు నెలలో 35 శాతం, సెప్టెంబర్ నెలలో 35 శాతం, అక్టోబర్‌లో 25 శాతం, నవంబర్‌లో 20 శాతం మేర లోటు

వర్షపాతం నమోదు కానుందన్నారు. డిసెంబర్ నెలలో మాత్రం 1 శాతం అదనపు వర్షపాతం నమోదువుతుంది. వివిధ బేసిన్లల్లో జలాలు

తగ్గిపోతున్నాయి. ప్రాజెక్టులు, రిజర్వాయర్లల్లో జలాలు అడుగంటుతున్నాయి. శ్రీశైలానికి 753 టీఎంసీల నీరు రావాల్సి ఉంటే.. ఈసారి 214 టీఎంసీల నీరు మాత్రమే వచ్చింది. మన రాష్ట్రానికి నీళ్లు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వస్తాయి. వాళ్ల రిజర్వాయర్లు నిండిన తర్వాతే మనకు నీళ్లు వస్తాయి. దీని వల్ల శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు నీరు తక్కువగా వస్తోంది. గోదావరి బేసిన్లో కూడా జలాల లభ్యత తక్కువగా ఉంది' అని అన్నారు.

## బెంగాల్ తారాపీఠ్ హోటల్‌లో మంటలు

మంటు క్షణాల్లో వ్యాపించడంతో ఏడుగురు మృతి

నిద్రలో ఉండగా తెల్లవారు జామున



-2లో


-2లో

## బీహార్ ఆలయ తొక్కిసలాట ఘటన

ఏడుగురు మృతి

తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.


-2లో

## హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు కేసు నమోదు చేసిన బిజెపి నేతలు


-2లో

## 92,87,577 మంది ఓటర్లకు నోటీసులు

ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు.

- ఇంటికొచ్చి ఇవ్వనున్న బీఎల్‌వోలు
- వారంతా 11 గుర్తింపు కార్డుల్లో ఒకటి చూపాలి మరో 73.39 లక్షల ఓట్లు తొలగింపు ఎలాంటి అభ్యంతరాలు లేని ఓటర్లు 1,71,99,636 మంది
- ముసాయిదా జాబితా విడుదల
- ఫారం-6 ద్వారా కొత్తగా నమోదు చేసుకోవచ్చు
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి వెల్లడి


-2లో

## 22ఏ భూములపై ఆందోళన వద్దు

- అధికారుల తప్పిదం వల్లనే ఇలా జరిగింది
- అందుకు ప్రజలను క్షమాపణలు కోరుతున్నాం
- నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తాం
- టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలి
- ప్రజలను ఆఫీసులకు తిప్పే అధికారులపై చర్యలు తీసుకుంటాం
- మీడియా సమావేశంలో రెవెన్యూమంత్రి పొంగులేటి వివరణ

ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005-994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి.



-2లో

## కళ్యాణ,షాదీముబారక్ కొనసాగుతుంది

- గత ప్రభుత్వం పక్కాగా అమలు చేయలేదు
- అందుకే కోర్టుల్లో కేసులు వచ్చాయి
- దీనిపై డివిజన్ బెంచ్‌కు అప్పీల్ చేస్తున్నాం
- ధర్నాలు చేసే వారు పథకలంఓ తప్పిదాలపై మాట్లాడాలి

తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ఇలా అయిందన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా మండలస్థాయి ప్రజావాణి

- 565 మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో నిర్వహణ
- మొత్తం 5,410 వినతుల స్వీకరణ ..10,753 మంది అధికారుల హాజరు
- జిన్నారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోనూ ప్రజావాణి
- ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి వెల్లడి





# కళ్యాణ,షాదీముబారక్ కొనసాగుతుంది

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కళ్యాణ లక్ష్మి పథకంపై వివరించారు. కళ్యాణ్ లక్ష్మి పథకం పై ఇప్పటివరకు జారీ చేసిన 8 జీవోలను ఒక పిటిషన్ హైకోర్టులో వేసిందన్నారు. అందులో భాగంగా ఈ పథకాన్ని ఆపాలని హైకోర్టు మధ్యంతర ఆదేశాలకు ఇవ్వడం జరిగింది. దీనిపై డివిజనల్ బెంచ్ కు అప్పీల్ కై వెళుతున్నాము. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ఈ పథంలోని లొసుగులు ఏదైనా ఉంటే అది గత ప్రభుత్వం 2014లో చేసిన పొరపాటు వల్ల తలెత్తినది. అప్పుడు సరైన రీతులో ఉత్తర్వులు ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. తమ ప్రభుత్వం త్వరలో గత ప్రభుత్వం చేసిన అన్ని తప్పిదాలను సరిచేసి ఈ పథకం కొనసాగేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం పథకం లోప భూయిష్టమైన జీవోలు ఇవ్వడం వల్లే ఈ పథకం ఇలా అయిందన్నారు. కౌంటర్ ఫైల్ చేయడానికి అధికారుల లోపమా లేదా ప్రభుత్వంలో న్యాయపరమైన అంశాలు చూసే వారి లోపమా అని విచారణ చేస్తున్నాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలని అన్నారు. పేదింటి ఆడబిడ్డ వివాహ సమయంలో కుటుంబంపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ పథకాలను గత ప్రభుత్వం ప్రారంభించింది. రాజకీయాలకు అతీతంగా పేదల ప్రయోజనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. పేదలకు నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ప్రభుత్వం వినియోగిస్తుంది. రాజకీయ పిటిషన్లు పై ఈ పథకం ఎందుకు కొనసాగిస్తున్నారు అని స్టే ఇచ్చింది.. పథకాన్ని ఎత్తివేయలేదు..ఇది గత ప్రభుత్వ పథకం దీనిని ఎత్తివేయాలని మేము ఆలోచన చేయలేదు. గతంలో నిధులు కేటాయింపులకు సంబంధించిన ఇబ్బంది ఉన్న మేము వచ్చిన తర్వాత గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేసాం.

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

హైదరాబాద్: తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు.



తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, మహిళా సంక్షేమంతో పాటు విద్య, వైద్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని, మన బిడ్డలను ప్రపంచంలోనే గొప్ప స్థానాల్లో చూడాలని నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ, జపాన్ దేశాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈరోజుల్లో ప్రైవేటు వైద్యం అత్యంత ఖరీదుగా మారింది. అందుకే పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిమ్స్ ను ప్రారంభించుకున్నాం

సీఎంఆర్ఎఫ్ కోసం రూ. 2526 కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు రూ. 5226 కోట్లు పేదల ఆరోగ్యం కోసం

ఖర్చు చేశాం. రెండేళ్లలో రూ.21,800 కోట్లు వైద్య ఆరోగ్య శాఖ కోసం ఖర్చు చేశాం. ఉస్మానియా ఆసుపత్రి శిథిలావస్థకు చేరితే,. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించాలని ప్రయత్నించలేదు. టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ ఆసుపత్రికి కేవలం టెంకాయకొట్టి వదిలేశారు

మేం అధికారంలోకి వచ్చాక సనత్ నగర్, ఎల్బీ నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం అని సిఎం వివరించారు. ఇవన్నీ పూర్తయితే 10 వేల పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయి. 2027, డిసెంబర్ 9 వరకు ఉస్మానియా, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ ఆసుపత్రులను పూర్తి చేస్తాం. ఒక్కో ఆసుపత్రికి ఒక్కో డైరెక్టర్ ను నియమించి పర్యవేక్షిస్తాం కార్పొరేట్ తరహాలో ఆసుపత్రుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఆసుపత్రికి వచ్చే రోగుల అటెండెంట్ లు ఉండేదుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తాం.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా సమయాన్ని కేటాయించే సూపర్ స్పెషాలిటీ వైద్యులకు ప్రోత్సహకాలను అందిచేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నానని అన్నారు. మేం టిమ్స్ ను ప్రారంభిస్తామని చెప్పగానే కొందరు పగటి వేషగాళ్లల్లా వచ్చి తిరిగి పోతున్నారు.కేటీఆర్ వచ్చి ఇది తామే కట్టామని చెప్పి వెళ్లారు. వెనక ఉన్న మెంటల్ హాస్పిటల్ కు వెళ్లి పేషంట్లకు టిమ్స్ లు కట్టింది నేనే నన్ను గుర్తుపట్టలేదా అని కేటీఆర్ అడిగాడట.అక్కడ ఉన్న రోగి ఊకో బిడ్డా నేను కూడా మొదట్లో అలాగే మాట్లాడేవాడిని.. రాను రాను వాడే తగ్గిపోతది అని చెప్పాడట.. మీరు కడితే పదేళ్లలో ప్రారంభించడానికి సమయం దొరకలేదా? మీ కుటుంబమే అధికారంలో వున్నపుడు ఎందుకు రిబ్బన్ కట్ చేయలేదు. మీరు ఎర్రవెల్లి, జన్వాడ, మొయినాబాద్, శంకర్ పల్లి ఫామ్ హౌసులు నిర్మించుకునేందుకు ఒక్క క్షణం కూడా ఆలస్యం కానివ్వలేదు. కానీ పేదలకు వైద్యం అందించే ఆసుపత్రులు పూర్తి చేయాలని ఆలోచన రాలేదా..ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకోండి..నియోజకవర్గానికో పది, 20 కోట్లు ఖర్చు చేసి సేవ చేస్తే మీ పాపాలు కొంతైనా తగ్గుతాయని అన్నారు.

# డబ్బులు దండుకోవడానికే నిషేధిత జాబితా



హైదరాబాద్: రాష్ట్రంలో 22ఎ సెక్షన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా భూములను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను తీవ్ర గందరగోళానికి, అ యొ ా వ ు య ా ని కి గురిచేస్తోందని.. బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఎవరి భూమి 22ఎలో ఉందో, ఎవరిది లేదో తెలియక రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని మాజీ హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 1999లోనే అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశారు. మన రాష్ట్రంలో 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆ చట్టాన్ని పూర్తిగా ఎత్తేశారు. కానీ ఆనాడు సీలింగ్ పరిధి నుంచి బయటపడి, క్లియర్ అయిన భూములను కూడా ఈ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ తీసుకొచ్చి సీలింగ్ యాక్ట్ కింద 22ఎలో పెట్టడం ఏ రకమైన న్యాయం..ఈ ప్రభుత్వానికి కనీస అవగాహన, పాలనపై పట్టు లేదనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఏకంగా ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు లాంటి ప్రభుత్వ భూములను కూడా 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారంటే ఈ అధికారుల పనితీరు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ నగరంలో లక్షలాది ప్రాపర్టీలను రాత్రికి రాత్రి ప్రొహిబిషన్ లిస్ట్‌లో చేర్చారు. శ్రీనగర్ కాలనీ సర్వే నంబర్ 8, 9లలో గత 20 ఏళ్లుగా ఇళ్లు కట్టుకుని ప్రశాంతంగా నివసిస్తున్న ప్రజల ప్రాపర్టీలను కూడా ఇప్పుడు 22ఎలో పెట్టడం దుర్మార్గం. 30 ఏళ్ల క్రితం కొనుక్కున్న అపార్ట్‌మెంట్ ఎ÷-లాట్లను కూడా నిషేధిత జాబితాలో పెడితే ఆ ప్రజలు ఇప్పుడు ఎక్కడికి పోవాలని హరీశ్ రావు ప్రశ్నించారు. తమ ప్రాపర్టీ 22ంలో ఉందన్న విషయం చాలామంది

సామాన్యులకు తెలియడం లేదు. తీరా రిజిస్ట్రేషన్ కోసం చలాన్లు కట్టి, డబ్బులు చెల్లించిన తర్వాత.. చివర్లో మీ భూమి 22ఎ లో ఉందని చెప్పి రిజిస్ట్రేషన్ ఆపేస్తున్నారు. పైగా రిజిస్ట్రేషన్ కోసం కట్టిన చలాన్ డబ్బులు కూడా వాపస్ ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల సొమ్మును నిలువునా దోచుకుంటోందని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఔక్షఅ వచ్చిన భూములకు బ్యాంకులు కూడా లోన్లు ఇచ్చాయి. ఇప్పుడు అవే భూములను తీసుకొచ్చి 22ఎ లో పెట్టడంతో అటు ప్రజలు, ఇటు బ్యాంకులు ఇద్దరూ ఆగం అవుతున్నారు. బంజారాహిల్స్ హౌసింగ్ సొసైటీ లాంటి ప్రాంతాలను సైతం ప్రొహిబిషన్ లో పెట్టారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు హరీశ్ రావు. 22ఎ అనేది ఈ ప్రభుత్వానికి ప్రజలను అడ్డగోలుగా దోచుకునే ఒక ఆయుధంగా మారిందన్నారు.

# 22ఎ భూములపై ఆందోళన వద్దు



హైదరాబాద్ ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారంటూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి 750 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ..అధికారుల పొరపాటు వల్ల ఇలా జరిగిందన్నారు. 22ఏ భూములపై నాలుగు జిల్లాల్లోని అధికారులతో కలిసి చర్చించాం. గతంలో ఆ భూములు యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయి. నిషేధిత జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందన్నారు. అధికారుల తరఫున క్షమాపణలు కోరుతున్నానని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆస్తుల్ని 22ఏ జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తాం. దీనికి సంబంధించి ఫిర్యాదులు ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 18005994788కు సంప్రదించాలన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉన్నవారు ఆందోళన చెందవద్దని పొంగులేటి అన్నారు. 22ఎ వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. దీన్ని బూచిగా చూపి ప్రజలను ఆఫీస్‌ల చుట్టూ తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో సత్వర కేసుల పరిష్కారం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జెన్యూన్ కేసుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 18005-994788కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 511 అప్లికేషన్లు, రంగారెడ్డి జిల్లాలో 146 అప్లికేషన్లు వచ్చాయి. హైదరాబాద్‌లో 49, సంగారెడ్డిలో 38 అప్లికేషన్లు వచ్చాయి. ప్రైవేటు భూమిని 22-ఎ కింద పెట్టారని 757 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇవన్నీ 22-ఎ జాబితాలోకి ఎందుకు వచ్చాయనే అంశంపై చర్చించాం. ప్రైవేటు ఆస్తుల యజమానులను ఇబ్బందిపెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. గ్రౌండ్ రియాలిటీ ఎలా ఉందనే అంశంపై సమీక్షించాం. న్యాయంగా ఉన్నవాటిని త్వరలోనే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం'.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. కోర్టులకు వెళ్లాల్సిన పనిలేదు. అధికారులకు అప్లికేషన్స్ ఇస్తే చాలని మంత్రి వివరించారు. న్యాయబద్ధమైన మీ ఆస్తులకు తొందరగా క్లియరెన్స్ లభిస్తుంది. ప్రజలు ఆందోళన చెందవద్దు. కొన్ని ప్రాంతాల్లో అధికారుల తప్పిదాలను గుర్తించాం. కోర్టు ఆదేశాలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయకపోవడం వల్లే సమస్య ఏర్పడింది. అధికారుల తప్పిదాలను సవరణ చేస్తున్నాం. నిజమైన కేసులు త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు.

## బీహార్ ఆలయ తొక్కిసలాట ఘటన

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ: బిహార్ లఖిసరాయ్‌లోని అశోక్ ధామ్ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతికి గురయ్యారు. తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు చేశారు. బిహార్‌లోని లఖిసరాయ్‌లో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. బాధితులకు స్థానిక యంత్రాంగం సహాయం అందిస్తోంది' అని ప్రధాని మోదీ అన్నారు. మరోవైపు, బాధితులకు బిహార్ ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదం గురించిన వివరాలను లఖిసరాయ్ జిల్లా మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు. శ్రావణ మాసం సందర్భంగా జలాభిషేకం చేసేందుకు వేలాది మంది భక్తులు అశోక్ ధామ్ ఆలయానికి చేరుకున్నట్లు తెలిపారు. దర్శనం కోసం మహిళలు, పురుషులు రెండు క్యూ లైన్లలో నిలబడి ఉండగా.. పురుషుల క్యూ లైన్‌కు సమీపంలో విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా కూలిపోయిందన్నారు. స్తంభానికి ఉన్నది కేబుల్ వైర్ అయినప్పటికీ.. విద్యుత్ వైర్ అనే పుకారు క్షణాల్లో వ్యాపించిందని పేర్కొన్నారు. దీంతో తొక్కిసలాట జరిగిందని తెలిపారు. రెండు నిమిషాల వ్యవధిలో ఏడుగురు మృతి చెందగా.. దాదాపు 12 మందికి పైగా గాయపడినట్లు జిల్లా మేజిస్ట్రేట్ పేర్కొన్నారు. బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం సదర్ ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. మృతులు, గాయపడిన వారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.



# రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా మండలస్థాయి ప్రజావాణి

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం విజయవంతమైంది. ప్రజల సమస్యలను వారి మండల స్థాయిలోనే నేరుగా స్వీకరించి, వాటికి పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. రాష్ట్రంలోని మొత్తం 565 మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో మండల స్థాయి ప్రజావాణి నిర్వహించగా, సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 566 మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించినట్లయిందని ప్రజావాణి రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ తెలిపారు. మండల స్థాయి ప్రజావాణికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి మొత్తం 5,410 వినతులు (పిటిషన్లు) అందాయి. ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చి, వాటి పరిష్కారం కోసం వినతులను సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని అధికారులు స్వీకరించి, సమస్య స్వభావాన్ని పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకునే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజావాణి కోసం అధికారులు శాఖ వారిగా డెస్క్ లు, హెల్ప్ డెస్క్ ను, మంచినీటి సౌకర్యాలు కల్పించారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10,753 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజలు సమర్పించిన వినతులను నేరుగా స్వీకరించడంతో పాటు, ఆయా సమస్యలకు సంబంధించిన వివరాలను తెలుసుకుని పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులు దృష్టి సారించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక జిల్లాకు సగటున 164 వినతులు అందాయి. జిల్లాల వారీగా అత్యధికంగా వినతులు అందిన జిల్లాగా కరీంనగర్ జిల్లా నిలిచింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 704 వినతులు స్వీకరించబడ్డాయి. అలాగే, ఒక మండలానికి సగటున అత్యధిక వినతులు అందిన జిల్లాగా కూడా కరీంనగర్ జిల్లా ముందంజలో ఉంది. కరీంనగర్ జిల్లాలో ఒక్కో మండలానికి సగటున 47 వినతులు అందాయి. మండల స్థాయిలోనే ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించడం ద్వారా సమస్యల పరిష్కార పక్రియను ప్రజలకు మరింత చేరువ చేయడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా లేదా రాష్ట్ర స్థాయి కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానిక స్థాయిలోనే సంబంధిత అధికారులకు తమ సమస్యలను వివరించే అవకాశం మండల స్థాయి ప్రజావాణి ద్వారా లభించింది. ÷-రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటిని పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి, అధికారుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతులు సమర్పించగా, అధికారులు కూడా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేశారు. కొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 566 మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడి, 5,410 వినతులు స్వీకరించబడ్డాయి.

# హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు

**కేసు నమోదు చేసిన బిజెపి నేతలు**

హైదరాబాద్: ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్‌కు షాక్ తగిలింది. ఈ మేరకు బోరబండ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఆమెపై కేసు నమోదు చేశారు. హిందూమతంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీశాయంటూ ఫిర్యాదులో తెలిపారు. సోషల్ మీడియాలో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అనసూయకు బీజేపీ నేతలు వార్నింగ్ ఇచ్చారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన అనసూయపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'జై శ్రీరామ్' ముసుగులో కొందరు దాడులకు దిగుతున్నారంటూ అనసూయ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ పోలీస్ కేసుపై తగ్గేదేలేదని అనసూయ అంటున్నారు. తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలతో దొంగలంతా బయటకు వస్తున్నారని.. ఈ విమర్శకులకు అనసూయ కౌంటర్ ఇచ్చారు.



# బెంగాల్ తారాపీఠ్ హోటల్‌లో మంటలు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ లోని బీర్‌భూమ్ జిల్లా తారాపీఠ్‌లో ఒక హోటల్‌లో మంటలు చెలరేగడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం తెల్లవారుజామున గ్రౌండ్‌ఫ్లోర్‌లోని హోటల్ రిసెప్షన్‌లో ఈ మంటలు మొదలయ్యాయి. క్షణాల్లోనే భవనమంతా వ్యాపించాయి. అప్పుడు అతిథులంతా నిద్రలో ఉన్నారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. ఓ నాలుగు అంతస్తుల హోటల్ భవనంలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ఏడుగురు సజీవ దహనం కాగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈరోజు తెల్లవారుజామున సుమారు 4 గంటల ప్రాంతంలో హోటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఏసీ యూనిట్లలో సాంకేతిక లోపం కారణంగా మంటలు వ్యాపించాయి. భారీగా మంటలు చెలరేగడంతో గ్రౌండ్ ఎ÷-లోర్ మొత్తం క్షణాల్లోనే పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సహాయక బృందాలు.. స్థానికులతో కలిసి రక్షణ చర్యలు చేపట్టారు. ÷ర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసి మృతులను, గాయపడిన వారిని రాంపూర్‌హాట్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, బాధితులంతా ప్రసిద్ధ కాళీ ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులుగా తెలుస్తోంది. అగ్నిప్రమాద ఘటనపై కోల్‌కతాకు చెందిన ఓ బాధిత మహిళ అతిథి స్పందించారు. హోటల్ మొత్తం పొగతో నిండిపోయిందని, దాని వల్ల చాలా మంది తప్పించుకోలేక పోయారని తెలిపారు. అలాగే, పలువురు శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది పడ్డారని వెల్లడించారు. బయటకు వచ్చేందుకు దారీ కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హోటల్‌లో కనీస అగ్నిమాపక భద్రతా చర్యలు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు. ÷ర్ అలారం కూడా పనిచేయలేదని పేర్కొన్నారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 92,87,577 మంది ఓటర్లకు నోటీసులు

హైదరాబాద్: తెలంగాణలో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్ ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. సర్ పక్రియలో మొదటి భాగం పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 78.30 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు అందినట్లు తెలిపారు. 2.73 శాతం మంది చనిపోయినవారిగా గుర్తించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. మరోవైపు సుమారు 60 లక్షల మంది అనామలీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే 32 లక్షల మంది ఓటర్లు మ్యాపింగ్ చేసుకోలేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో సుమారు 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించి తమ వివరాలను నిర్ధారించు కోవాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు వీలైనంత త్వరగా స్పందించాలని కోరారు. ఏ కారణంతో నోటీసు జారీ చేశామో స్పష్టంగా తెలియజేస్తామని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఓటు తొలగింపుపై అభ్యంతరాలు ఉన్నవారు తమ అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాలు, సంబంధిత దరఖాస్తులను పరిశీలించనున్నట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. పరిశీలన పక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సర్ పక్రియను పూర్తి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగా అధికారులు పాల్గొంటారని సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

భారత్ **ప్రతినిధి**

తెలుగు దిన పత్రిక

**గుంటూరు వార్తలు**

మంగళవారం, 18 ఆగష్టు 2026




# అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సి.యం. సాయి కాంత్ వర్మ సమీక్ష

**గుంటూరు, 17 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నందున, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సి యం సాయి కాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, రెవెన్యూ అంశాలు, ఆధార్ కార్డులు లేని యానాది కుటుంబాల గుర్తింపు, గ్రీన్ గుంటూరు, క్రాప్ ఇన్సూరెన్స్, వి.బి.జి. రామ్‌జీ తదితర అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం, ఎన్నికల సంఘం నుంచి అందే మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పోలింగ్ కేంద్రాల పరిస్థితి, సిబ్బంది సమన్వయం తదితర అంశాలపై ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



**పీజీఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేక దృష్టి :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రత్యేకంగా సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

**రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు :** ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను కూడా ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. భూ సంబంధిత సమస్యలు, ధ్రువీకరణ పత్రాలు, ఇతర రెవెన్యూ సేవలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలని తెలిపారు.

**కార్డులు లేని యానాదుల గుర్తింపు :** జిల్లాలో ఆధార్ కార్డులు లేని యానాది కుటుంబాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వారికి ఆధార్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత గ్రామాలు, నివాస ప్రాంతాలను అధికారులు సందర్శించి అర్హులైన వారిని గుర్తించాలని, అవసరమైన పత్రాలు, వివరాలను సేకరించి ఆధార్ నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**గ్రీన్ గుంటూరు కార్యక్రమంపై సమీక్ష :** గ్రీన్ గుంటూరు కార్యక్రమం కింద చేపడుతున్న పచ్చదనం, మొక్కల పెంపకం, వాటి సంరక్షణ కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా బాధ్యతలు కేటాయించాలని, మొక్కల జీవన శాతం పెంచేందుకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు.

**క్రాప్ ఇన్సూరెన్స్‌పై రైతులకు అవగాహన :** పంటల బీమా పథకం అమలుపై కూడా కలెక్టర్ సమీక్షించారు. అర్హులైన రైతులందరూ పంటల బీమా ప్రయోజనం పొందేలా వ్యవసాయశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. పంటల బీమా ప్రాముఖ్యతను రైతులకు వివరించి, అర్హత కలిగిన రైతులు తప్పనిసరిగా బీమా పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిదంగాజిల్లాలో అమలవుతున్న వి.బి.జి. రామ్‌జీ కింద చేపడుతున్న పనులను నిర్దేశిత లక్ష్యాల మేరకు వేగవంతంగా పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో పనుల నాణ్యతను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధిపనుల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచుకోవాలని తెలిపారు. ప్రతి అంశంలో పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, డిఆర్ఓ ఖాజావలి, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భార్య ఉండగానే రెండో పెళ్లి !



మహిళా పీఎస్ డీఎస్పీ హోంగార్డు లీలలు

రైల్వే పోలీస్ బావ అండదండలు

న్యాయం చేయాలంటూ పాత గుంటూరు పీఎస్‌లో మొదటి భార్య ఫిర్యాదు

**గుంటూరు, 17 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** మహిళల రక్షణ కోసం పనిచేసే మహిళా మండలి (దిశ ఉమెన్) పోలీస్ స్టేషన్ డీఎస్పీ వద్ద హోంగార్డుగా విధులు నిర్వహిస్తూనే, కట్టుకున్న భార్యను మోసగించి గుట్టుచప్పుడు కాకుండా రెండో వివాహం చేసుకున్న ఓ హోంగార్డు ఉదంతం వెలుగు చూసింది. తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు పాత గుంటూరు పోలీసులను ఆశ్రయించింది.

**19 ఏళ్ల దాంపత్యం:** పాత గుంటూరు యాదవుల బజార్ నివాసి కె. బేబి రాణి, షేక్ అబ్దుల్ వహాబ్‌లు 2008 ఏప్రిల్ 25న ప్రేమ వివాహం చేసుకున్నారు. అబ్దుల్ వహాబ్ ప్రస్తుతం మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ వద్ద హోంగార్డుగా పనిచేస్తున్నాడు. దాదాపు 19 ఏళ్ల వీరి దాంపత్య జీవితంలో పిల్లలు లేకపోవడంతో, 2021లో అక్క కుమార్తెను దత్తత తీసుకుని పెంచుకుంటున్నారు.

**వివాహేతర సంబంధం – గుట్టుచప్పుడు కాకుండా రెండో పెళ్లి:** గత ఏడాది కాలంగా అబ్దుల్ వహాబ్ సుద్దపల్లి డొంకకు చెందిన దాసరి తిరపతమ్మ (36) అనే మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయం తెలిసి కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టగా, రైల్వే పోలీస్‌గా పని చేస్తున్న భర్త బావ దావూద్ సాహెబ్ కూడా వహాబ్‌కే వత్తాసు పలికాడు. అనంతరం మొదటి భార్యకు ఎటువంటి సమాచారం లేకుండా జూలై నెలలో తిరపతమ్మను అబ్దుల్ వహాబ్ రెండో పెళ్లి చేసుకున్నాడు. వివాహానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ స్టేటస్‌లలో సైతం పోస్ట్ చేశారు.

**బాధితురాలి ఆవేదన :** గత రెండు నెలలుగా తనను పూర్తిగా విస్మరించి, ఫోన్లు చేసినా స్పందించకుండా ఒంటరిదాన్ని చేశాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. పెళ్లికి సంబంధించిన వీడియోలు, ఫోటో ఆధారాలను పోలీసులకు సమర్పిస్తూ, మోసానికి పాల్పడిన భర్తపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వేడుకుంది.

# ఓటర్ల హియరింగ్ కి తప్పనిసరిగా హాజరు కావాలి : ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, 17 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న వారికి హియరింగ్ జరుగుతుందని, నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై తమ ఓటు హక్కు నిలుపుకోవాలని గుం టూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమంలో భాగంగా గత నెల రోజులుగా ఓటర్లు ఎన్యురేషన్ ఫారాలు అందించారని, ఓటర్లను ఎన్నికల అధికారులు ప్రత్యేక క్యాంపన్ ద్వారా మ్యాపింగ్ చేశారని తెలిపారు. ఓటర్లకు చిన్నచిన్న అక్షర దోషాలుగానీ, తల్లిదండ్రుల పేర్లు మ్యాచింగ్ అవ్వకపోవడంగానీ వంటి సమస్యలు ఉన్నవారికి నోటీసులు జారీ చేశారన్నారు. ఆయా నోటీసులు అందుకున్న ప్రతి ఓటరూ హియరింగ్ కు హాజరు కావాలని సూచిం చారు. కేంద్రం ఎన్నికల సంఘం సూచించిన ధ్రువీ కరణ పత్రాలలో ఏదైనా తీసుకెళ్లవచ్చని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నోటీసులు అందుకున్న ఓటర్లకు ఎలాంటి సమస్యలు ఉన్నా, ఏదైనా సందేహాలు ఉన్నా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఓటర్లకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహకారం అందిస్తామని, అదే సమయంలో గుంటూరు మున్సిపల్ కార్యాలయంలోనూ సంప్రదించవచ్చని తెలియజేశారు.

# చిన్నారులు వీక్షించిన 'పిజిఆర్ఎస్'






**గుంటూరు, 17 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రజల సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అధికారులు చేపడుతున్న చర్యలను తెలుసుకునేందుకు నంబూరు వివా పాఠశాల 5 వ తరగతి విద్యార్థులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం ఎలా నిర్వహిస్తారు, ప్రజల నుంచి అర్జీలు ఏ విధంగా స్వీకరిస్తారు, వాటిని సంబంధిత శాఖలకు ఎలా పంపిస్తారు, సమస్యల పరిష్కారాన్ని ఏ విధంగా పర్యవేక్షిస్తారు తదితర అంశాలను విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులకు డీఆర్ఓ ఖాజావలి పీజీఆర్ఎస్ నిర్వహణ తీరును, ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారుల బాధ్యతలను చక్కగా వివరించారు. అదే సమయంలో విద్యార్థులు పరిశీలించిన అంశాలు, వారు గమనించిన విషయాలను డీఆర్ఓ వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు చేస్తున్న కృషిని ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థుల్లో పరిపాలనా వ్యవస్థపై అవగాహన పెంపొందుతుందని డీఆర్ఓ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ యంత్రాంగం పనితీరును విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకోవడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 538 అర్జీలు అందాయి. అందులో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 314, పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 143 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 11 అర్జీలు, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 30 అర్జీలు, గుంటూరు నగర పాలక సంస్థకు 37, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 3 అర్జీలు అందాయి.

# రైతు మరియు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి



**గుంటూరు, 17 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులతో రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి అన్నారు. రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు రైతు, కౌలు రైతుసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఖరీఫ్ సాగు గణనీయంగా తగ్గిపోయిందన్నారు. వేసిన పంటలు సైతం వర్షాలు లేక ఎండిపోతుండటంతో రైతులు పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత రెండేళ్లుగా రైతులకు అందాల్సిన పంటల బీమా పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, వడ్డీ రాయితీ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని కోరారు. సాగు ఖర్చులు భారీగా పెరిగిన నేపథ్యంలో ఎరువులు, పురుగుమందులు, డీజిల్, వ్యవసాయ యంత్రాల ధరలను తగ్గించాలని, పెరిగిన సాగు ఖర్చులకు అనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు అందించాలని రంగారెడ్డి కోరారు. కౌలు రైతులకు ఎలాంటి హామీ లేకుండా రూ.2 లక్షల వరకు రుణాలు ఇవ్వడంతో పాటు సులభతరంగా కౌలు రైతు గుర్తింపు కార్డులు జారీ చేయాలని అన్నారు. అన్నదాత సుఖీభవ బకాయిలు, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, వడ్డీ రాయితీ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కౌలురైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి పి.వి. జగన్నాథం మాట్లాడుతూ వర్షాభావంతో నష్టపోయిన రైతులకు, ఉద్యాన రైతులకు తగిన పరిహారం అందించాలని కోరారు. మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ధరల వ్యత్యాస పథకం కింద ఎకరానికి రూ.21 వేల చొప్పున చెల్లించాలని, దానిమ్మ, బత్తాయి తోటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగునీటి కాలువల్లో పూడిక, గుర్రపుడెక్క, తూటికాడ తొలగించి, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మరమ్మతు చేయాలని, చెరువుల ఆక్రమణలను తొలగించి కట్టలను బలోపేతం చేయాలని కోరారు. వ్యవసాయ సంక్షోభంతో ఆత్మహత్యలు చేసు కున్న రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, 50 ఏళ్లు దాటిన రైతులు, కౌలు రైతులకు నెలకు రూ.10వేల పింఛన్ ఇవ్వాలని జగన్నాథం కోరారు. దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు ప్రభుత్వ హామీ మేరకు క్వింటాకు రూ.7 వేల చొప్పున చెల్లించాలని, సీడ్ రైతు లకు కంపెనీల నుంచి రక్షణ కల్పించేలా చట్టబద్ధమైన ఒప్పందాలు చేయించాలని అన్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి భూములు కోల్పో యే రైతులకు న్యాయం చేయాలని కోరారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరు పతయ్య మాట్లాడుతూ గుంటూరు ఛానల్‌ను ఆధునీకరించి, మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టాలని, గుర్రపుడెక్క, తూటికాడ తొలగించి శాశ్వత ప్రాతిపదికన లైనింగ్ ఏర్పాటు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

# విద్యుత్ కు అంతరాయం

**గుంటూరు, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు నగరంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం గం. 09.00ల నుండి సాయంత్రం గం. 04.00ల వరకు గుంటూరు బృందావన్ గార్డెన్స్ మరియు రాజేంద్రనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పటాన్ హుస్సేన్ ఖాన్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ గురవయ్య సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.


# చలో విశాఖపట్నం



**గుంటూరు, 17 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరగనున్న భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు గుంటూరు జిల్లా బిజెపి బృందం బయలుదేరింది. గుంటూరు రైల్వే స్టేషన్ నుండి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో జిల్లా ముఖ్య నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు విశాఖపట్నానికి ప్రయాణమయ్యారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై జరగనున్న ఈ కీలక సమావేశాల్లో జిల్లా ప్రతినిధులు పాల్గొననున్నారు. బయలు దేరిన వారిలో ముఖ్యులు శివ మకుటం, దర్శనపు శ్రీనివాస్, భీమినేని చంద్రశేఖర్, బజరంగ్ రామకృష్ణ, సురేష్ జైన్, వాసుదేవ్ నాయుడు బిఎల్ఎ 1లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మరియు మండల అధ్యక్షులు బయలుదేరి వెళ్లారు.

# 282 వాహనాలపై అపరాధ రుసుము వసూలు

## గుంటూరు ఉప రవాణా కమిషనర్ కె.సీతారామి రెడ్డి



**గుంటూరు, 17 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** జిల్లాలో 282 వాహనాలపై అపరాధ రుసుము వసూలు చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ కె.సీతారామి రెడ్డి తెలిపారు. "కంట్లో ఇసుక..!" శీర్షికన ఒక పత్రికలో ప్రచురితమైన వార్తపై ఉప రవాణా కమిషనర్ స్పందిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో 167 గూడ్స్ వాహనాలపై టార్పాలిన్ లతో కప్పకపోవడం వలన కేసులు నమోదు చేసి రూ.4.62 లక్షలు, 115 గూడ్స్ వాహనాలపై ఓవర్లోడ్ కేసులు నమోదు చేసి రూ.62.58 లక్షలు అపరాధ రుసుము విధించడం జరిగిందని చెప్పారు. వాహన తనిఖీ అధికారులకు, సహాయ వాహనా తనిఖీ అధికారులకు నిరంతరం నిఘా కొనసాగించాలని, ఆదేశములను ఖచ్చితంగా అమలు చేయాలనీ స్పష్టం చేయడం జరిగిందని వివరించారు. టార్పాలిన్ తో కవర్ చేయని వాహానాలను నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# ఏఎన్‌యూ లో ఉచిత బ్యూటీషియన్ మరియు మెహందీ శిక్షణ ప్రారంభం




**గుంటూరు, 17 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఒకేషనల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో సీఆర్ఆర్, ఎక్సెల్ఆర్ సంయుక్తంగా రూసా 2.0 నిధులతో ఐదు రోజుల ఉచిత బ్యూటీషియన్, మెహందీ డిజైనింగ్ శిక్షణను ప్రారంభించారు. కార్య క్రమంలో ఏఎన్ఐర్యీ రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ, వృత్తి నైపుణ్య శిక్షణతో యువతకు స్వయం ఉపాధి, ఆర్థిక స్థిరత్వం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.వెంకటరమణ, స్వప్న, శ్యామల, సిబ్బంది వీరాంజనేయులు, ఏసమ్మ, శిక్షణ పొందే 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై మీడియా తనదైన శైలిలో స్పందించాలి

## ఇస్రో, నాసా విశ్రాంత శాస్త్రవేత్త చందు సాంబశివరావు



**గుంటూరు, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** నానాటికీ పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు, వ్యవస్థను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత రాజ్యాంగంలోని నాలుగో స్తంభమైన పాత్రికేయ రంగంపై ఉందని ఇస్రో, నాసా విశ్రాంత శాస్త్రవేత్త, మేధావి చందు సాంబశివరావు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందూ కళాశాల సమావేశ మందిరంలో 'సోషల్ మీడియా ప్రభా వం-సైబర్ నేరాలు-ఏఐ టెక్నాలజీ' అంశంపై సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చందు సాంబశివరావు మాట్లాడుతూ.. జెన్సీ కాలంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను విస్తృతంగా వినియో గించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిజం ప్రాధాన్యంపై సరైన అవగాహన లేకపోవడం, పారిశ్రామిక వేత్తల చేతుల్లో జర్నలిజం బందీ కావడం బాధాకరమన్నారు. పాత్రికేయ వృత్తికి రక్షణ, గౌరవం కల్పించాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలపై ఉందన్నారు. ఎనిమిది దశాబ్దాల భారత ప్రజాస్వామ్యంలో 24గంటలు శ్రమిస్తూ విధులు నిర్వహిస్తున్న విలేకరులకు కనీస వేతన చట్టాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పత్రికా యాజమాన్యాలు విఫలమయ్యాయని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ఫేక్ అకౌంట్లను ఉపయోగించే వారిని కట్టడి చేసేలా జర్నలిస్టులు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.

# బిజేపి పార్టి మండల అధ్యకునికి శుభాకాంక్షల వెల్లువ



**ఇబ్రహీంపట్నం, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** విజయవాడ రూరల్ గొల్లపూడి మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడుగా దుద్దుకూరి తిరుపతినాయుడు నియమితులైన సందర్భంగా మండల పరిదిలోని పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తిరుపతి నాయుడు భవానీ దంపతుల పెళ్ళిరోజు కూడా కలసి రావడంతో దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా తిరుపతి నాయుడు మాట్లాడుతూ తన పెళ్ళిరోజున ఇలాంటి మంచి పదవరావడం సంతోషంగా ఉందని తెలిపారు.

# గుంటూరు నగరంలో 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్' నిషేధం

## కమిషనర్ మయూర్ అశోక్




**గుంటూరు, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు నగరంలో ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా గుంటూరు నగరపాలక సంస్థ 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లు మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై సోమవారం (17వతేదీ) నుండి పూర్తి స్థాయి నిషేధాన్ని అమలు చేసింది. వాణిజ్య సంస్థలు, దుకాణాలు, వీధి వ్యాపారులు మరియు ప్రజలు నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగించినా, విక్రయించినా జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు తప్పవని నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణ దారులకు రెండు విడతలు అపరాధ రుసుం విధించినప్పటికీ మార్పు లేకపోతే, ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు దుకాణాలను సీజ్ చేస్తాం అన్నారు. వార్డు స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలు హోల్‌సేల్, రిటైల్ దుకాణాలు, గోదాములలో ప్రతిరోజూ తనిఖీలు చేపడతాయి. ప్లాస్టిక్ సంచులకు బదులుగా పర్యావరణహితమైన గుడ్డ లేదా కాగితపు సంచులను మాత్రమే వినియోగించి నగర పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. నగరంలో ఎక్కడైనా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన కవర్లు లేదా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలు/వినియోగం కనిపిస్తే వెంటనే జీఎంసి కాల్ సెంటర్ 0863-2345103 కు సమాచారం అందించాలని తెలిపారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవం

### గుంటూరు నగర కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### హిందూ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణం లో 'సోషల్ మీడియా ప్రభావం-సైబర్ నేరాలు-ఏఐ టెక్నాలజీ' అంశాల పై సదస్సు




**గుంటూరు, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ, సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి సంఘం జెండాలతో ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించి అమరావతి రోడ్డులోని హిందూ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకున్నారు. అనంతరం హిందూ కళాశాల సమావేశ మందిరంలో 'సోషల్ మీడియా ప్రభావం-సైబర్ నేరాలు-ఏఐ టెక్నాలజీ' అంశంపై సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చందు సాంబశివరావు మాట్లాడుతూ జెన్సీ కాలంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను విస్తృతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిజం ప్రాధాన్యంపై సరైన అవగాహన లేకపోవడం, పారిశ్రామికవేత్తల చేతుల్లో జర్నలిజం బందీ కావడం బాధాకరమన్నారు. పాత్రికేయ వృత్తికి రక్షణ, గౌరవం కల్పించాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలపై ఉందన్నారు. ఎనిమిది దశాబ్దాల భారత ప్రజాస్వామ్యంలో 24 గంటలు శ్రమిస్తూ విధులు నిర్వహిస్తున్న విలేకరులకు కనీస వేతన చట్టాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పత్రికా యాజమాన్యాలు విఫలమయ్యాయని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ఫేక్ అకౌంట్లను ఉపయోగించే వారిని కట్టడి చేసేలా జర్నలిస్టులు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపు



నిచ్చారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ కె. జ్యోతిర్మయి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణలో భారత్ 150వ స్థానంలో ఉండటం బాధాకరమన్నారు.



సోషల్ మీడియా సైబర్ సెల్ పోలీసు అధికారి కిషోర్ మాట్లాడుతూ క్లిష్టమైన సైబర్ నేరాల దర్యాప్తు, నియంత్రణలో ఏఐ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. విద్యార్థులు, యువత నకిలీ సోషల్ మీడియా ఖాతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుంటూరు నగర అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకయ్య, కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులపై జరిగే అన్ని రకాల దాడులను సంఘటితంగా ఎదుర్కొనేందుకు ఏపీయూడబ్ల్యూజే కృషి చేస్తోందన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు రూ.25 లక్షల కుటుంబ ఆరోగ్య బీమా, ఇళ్ల నిర్మాణానికి సదుపాయాలు, ఉచిత రైల్వే పాసులు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మల్లిఖార్జునరావు, విరణ్ జ్యోతి, గిరిధర్, వెంకటేశ్వరావు తదితరులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ సుబ్బారావు, హిందూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగభూషణం, డాక్టర్ సీతారామయ్య, డాక్టర్ సుస్మిత, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సేవకుమార్, పూర్వ ఐజేయూ సభ్యులు ఆది గిరిధర్, యూనియన్ రాష్ట్ర నాయకులు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు నాగుల్ మీరా, రాష్ట్ర నాయకులు పులివర్తి శ్రీనివాసరావు, భక్తవత్సలరావు, జిల్లా కార్యదర్శి రాంబాబు, సామ్నా జిల్లా అధ్యక్షకార్యదర్శులు రఘువీరారెడ్డి, చెరుకూరి శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే, సామ్నా ప్రతినిధులు వీఎల్






నరసింహారావు, తిరుపతిరెడ్డి, వెంకటేశ్వరరావు, ఆళ్ల వీర భద్రరావు, లూర్దురాజు, పరశురామ్, సుజిబాబు, పరశ్యామ్, అప్పారావు, రామ్ భాస్కర్, సుబ్బారావు, శ్రీనాధ్, కోటి, మణి, శ్రీనివాసరావు, సామ్నా సభ్యులు షైక్. జహిరుల్లా, ఎం. శ్రీనివాస్, ఇండ్ల శ్రీధర్ బాబు, శ్రీనివాసులు, షైక్. రెహ్మాన్, ఎస్‌జే రాజు, రాజ్ కుమార్, తిరుపతి రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కావూరు పీహెచ్‌సీలో పల్నాడు డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

### ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి డాక్టర్ సిహెచ్. రత్నం మోహన్

**చిలకలూరిపేట, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను మరింత చేరువ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పల్నాడుజిల్లా వైద్యాధికారి (ఐవీఎ) డాక్టర్ సిహెచ్.రత్నం మోహన్ స్పష్టం చేశారు. చిలకలూరిపేట మండల పరిధిలోని కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (గ్రాఎజ) సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.



**రికార్డులు, మందుల లభ్యతపై ఆరా**

ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ విభాగం, ల్యాబొరేటరీ, ఫార్మసీ, ప్రసవ వార్డులను ఆయన పరిశీలించారు. రోగుల హాజరు పట్టిక, మందుల నిల్వ రిజిస్టర్లను తనిఖీ చేసి, అవసరమైన అన్ని అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చికిత్స అందించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ నవీన్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ నాగేశ్వరరావు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తవలస రైల్వే లైన్ల విస్తరణపై గ్రామసభలో బాధితుల ఆగ్రహం

**కొత్తవలస, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కొత్తవలస రైల్వే స్టేషన్ పరిధిలో మూడో, నాలుగో రైల్వే లైన్లను కొత్తగా ఏర్పాటు చేసేందుకు రైల్వే అధికారులు చేపడుతున్న చర్యలపై బాధిత కుటుంబాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మూడో, నాలుగో లైన్ల పరిధిలో ఉన్న షాపులు, ఇళ్లు, ఇతర నిర్మాణాలకు సంబంధించి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, పూర్తిస్థాయి సర్వే నిర్వహించకుండానే గ్రామసభ నిర్వహించడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సమాచారం ఇవ్వకుండా, మూడో లైన్‌లో, నాలుగో లైన్‌లో ఎవరు ఉన్నారు అనే వివరాలను పూర్తిగా సర్వే చేయకుండా నాలుగో లైన్ సర్వే ఎలా నిర్వహిస్తారని వారు అధికారులను ప్రశ్నించారు. ముందుగా క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి, ప్రతి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నాలుగో



సచివాలయంలో జరిగిన గ్రామసభలో బాధితులు అధికారుల తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. సర్వే పూర్తి చేసి, బాధిత కుటుంబాలతో చర్చలు జరపకుండా రైల్వే లైన్ విస్తరణకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారుల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాల సమస్యలను ముందుగా తెలుసుకుని, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు సైతం తమ జీవనోపాధి, భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, బాధితుల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే రైల్వే లైన్ల విస్తరణపై నిర్ణయం తీసుకోవాలని గ్రామసభలో ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు అయిన మోపాడు పెంటాజీ, బాబ్జి, బొంత వెంకట్రావు, పప్పు అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### చిలకలూరిపేటలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవం

### పలు వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమలు మరియు నిత్యవసర సరుకులు, బియ్యం కూరగాయలు, పంపిణీ

**చిలకలూరిపేట, 17 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 70వ ఆవిర్భావ దినోత్సవాన్ని చిలకలూరిపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ చిలకలూరిపేట డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, 60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో అమలవుతున్న వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ (WJHS)లో నెట్‌వర్క్ ఆస్పత్రుల వద్ద ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి బకాయిలు ఉన్నాయనే కారణంతో కొన్ని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఔజీఎూ కార్డులను అనుమతించకపోవడం, కొన్ని వైద్య ప్రక్రియలకు కార్డు



వర్తించకపోవడం వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ లోటుపాట్లను సరిచేసి పథకాన్ని మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని కోరారు. ఔజీఎూ అమలులో రోజువారీగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు సమాచార శాఖ, ఎన్టీఆర్ హెల్త్ కేర్ ట్రస్ట్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష, కార్యదర్శులు పావులూరి బ్రహ్మానందం, బాలు, సభ్యులు గిరి, వెంకట్రావు, శ్రీను, మస్తాన్ రావు, మనోజ్, మధు, నారాయణస్వామి, రమేష్, నాగచౌదరి, విజయ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్లా బక్షు, మురళి, సత్యం, కిషోర్, వాసు, ప్రసాదు, ప్రసన్న, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.





అనంతరం బాపూజీ, ప్రశాంతి వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాన్ని మరియు నిత్యవసర సరుకులు, బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు.

# పిజిఆర్ఎస్ అర్జీలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ఎంఎస్ హరెంధిర ప్రసాద్



**కాకినాడ బ్యూరో, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజల సంతృప్తే అధికారుల పనితీరుకు ప్రధాన కొలమానమని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హారేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి పీజిఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. అర్జీలు స్వీకరణకు ముందు గా గతంలో పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీల పై జిల్లాఅధికారులు తీసుకున్న చర్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన అర్జీలు పరి ష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ఆదే శించారు. ప్రజలకు వచ్చే ఐవీఆర్ఎస్ కాల్స్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఈ కాల్ కు సరైన స్పందన ఇవ్వడం ద్వారా ప్రభుత్వ సేవల నాణ్యత మెరుగు పడుతుందని,ప్రజలు నుండి అందిన ప్రతి వినతి ని సంబంధిత శాఖలు అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, ధరఖాస్తు దారులతో మాట్లాడి నిర్ణీత గడువులోగా సత్వర పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. అర్జీదారులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వారికి పూర్తి సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే దానికి గలకారణాలను లబ్దిదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం లో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదని ఎండార్స్మెంట్లు తప్పుగా నమోదు చేయడం వంటి అంశాలు పట్ల సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. మానవీయ కోణంలో ప్రతి సమస్య కు నిబంధనలకు లోబడి పరిష్కారాలు అందించాలన్నారు. ఫిర్యా దులపరిష్కారంలో అలసత్వం వహించకుండా నిర్దేశిత గడువు లోపల సమస్యను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చే ప్రతి ఫిర్యా దును క్షుణ్ణం గా పరిశీలించితగు పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి సమస్యకు నాణ్యతతో సంతృప్తి కరమైన పరి ష్కారమార్గాలు అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి వచ్చే ఫిర్యాదులు పరిష్కారం లో జాప్యాలకు తావు లేకుండా క్షేత్రస్థాయి లో సమగ్రంగా విచారించి పరిష్కరిస్తూ వెంటనే రిపోర్టులు సమర్పించాలని ఆదేశించారు. పిఠాపురం పట్టణ పరిధి లోని జగ్గయ్య చెరువు నీరు కలుషి తం కాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. కోర్టు కేసులకు సంబంధించి ఒకాలత్ ను వెంటనే ఫైల్ చేయాలని సంబంధిత అధికారులను ఆదే శించా రు.డ్వామా, డిపిఓ, పంచాయతీరాజ్ శాఖలలో కొత్తగా కేసులు వచ్చాయని వాటికి కూడా ఒకాలత్తులు సమర్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో పాటు జేసి,డి డి ఓ.వాసుదేవరావు,బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస రావు,స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు నోడల్ అధికారి జె వేణు గోపాల్, అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

## గండేపల్లి లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు



**కాకినాడ జిల్లా (గండేపల్లి), 17 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు వ్యాఖ్యానించారు. సోమవారం గండేపల్లి గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండేళ్ల కూటమి ప్రభుత్వం నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమంలో పోతుల మోహన రావుముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేసి ప్రజల నుంచి సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహనరావు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సామాజిక భద్రతా పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, దీపం 2 పథకం, తల్లికి వందనం, స్త్రీ శక్తి తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలితే కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. గత రెండేళ్లలో గండేపల్లి గ్రామంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ 20,000 రూపాయలు రైతులకు, ఆటో డ్రైవర్లకు 15000అందజేయడం, సామాజిక పెన్షన్ లు4000, దివ్యాంగులకు 6000, 10000, 15000 తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 13000 అందజేయడం జరిగిందన్నారు. గ్రామంలో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, సీసీ డ్రైన్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, ఇప్పర్ల సురేష్, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, ముంగర సూర్యారావు, తణుకు వీర వెంకట సత్యనారాయణ, ఇనుపకోళ్ల సంజీవయ్య, పెనుగాడి నాగరాజు, నాళం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు

# విద్య తోనే విద్యార్థుల భవిష్యత్తు





**గుంటూరు, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** నాయీ బ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్షిప్స్ ప్రతిబా పురస్కారాల సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ ఎన్ని చర స్థిరాస్తులు ఉన్న నాయీ బ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు విద్య ద్వారానే భవిష్యత్తు ఉండగలదని, ఎవరు పంచుకోలేనిది విద్య ఒక్కటేనని ప్రతి ఒక్కరూ పిల్లలను ఉన్నత స్థాయి వరకు చదివించాలని అప్పుడు మాత్రమే అసమానతలు తొలగుతాయని, అన్ని రంగాలలో పట్టు సాధించాలంటే ఒక విద్యతోనే సాధ్యమని తాటికొండ నరసింహారావు ఉద్బోధించారు. నేడు గుంటూరు జిల్లా మంగళగిరిలో నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో కీ"లు తెంపల్లి నారాయణరావు లక్ష్మీ వారి జ్ఞాపకార్థం టి శివ సుబ్రహ్మణ్యేశ్వర రావు లక్ష్మీ వారి సౌజన్యంతో 20 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్షిప్లు, ప్రతిభా పురస్కారాలు పెద్దల చేతుల మీదగా అందిం చటమైనది. రిటైర్డ్ ఏ ఇ,నాయీబ్రాహ్మణ జేఏసీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు తెంపల్లి దుర్గారావు అధ్యక్షతనజరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఉ డా రిటైర్డ్ ఉద్యోగి జి ఉమామహేశ్వరరావు పత్తూరి శ్రీనివాసరావు టి రాఘవేంద్రరావు తాటికొండ శివాజీ పాల్గొని ప్రసంగించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు కే పూర్ణచంద్రరావు, టి అంకమ్మరావు, ఏ ఉమామహేశ్వరరావు, టి హరిబాబు, మున్నంగి శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.


# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

## గండేపల్లి లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు





**కాకినాడ జిల్లా (గండేపల్లి), 17 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు వ్యాఖ్యానించారు. సోమవారం గండేపల్లి గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండేళ్ల కూటమి ప్రభుత్వం నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమంలో పోతుల మోహన రావుముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేసి ప్రజల నుంచి సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహనరావు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సామాజిక భద్రతా పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, దీపం 2 పథకం, తల్లికి వందనం, స్త్రీ శక్తి తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో అరాచకం రాజ్యమేలితే కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. గత రెండేళ్లలో గండేపల్లి గ్రామంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ 20,000 రూపాయలు రైతులకు, ఆటో డ్రైవర్లకు 15000అందజేయడం, సామాజిక పెన్షన్ లు4000, దివ్యాంగులకు 6000, 10000, 15000 తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 13000 అందజేయడం జరిగిందన్నారు. గ్రామంలో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, సీసీ డ్రైన్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, ఇప్పర్ల సురేష్, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, ముంగర సూర్యారావు, తణుకు వీర వెంకట సత్యనారాయణ, ఇనుపకోళ్ల సంజీవయ్య, పెనుగాడి నాగరాజు, నాళం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.


# ప్రాధమిక పాఠశాలకు విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ నాగరాజు చేయూత



**విజయవాడ, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** విశ్రాంత సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్, జీఎస్టిఅసిస్టెంట్ కమిషనర్ మేడిద నాగరాజు, తనఉన్నతికి సోపానంగా నిలిచిన పాఠశాల అభివృద్ధికి అండగా నిలిచారు. సోమవారం విజయవాడ భవానిపురం లోని సీ.ఎస్.ఐ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే విధంగా టెలివిజన్ ను నాగరాజు బహుమతిగా అందచేసారు. ఇదే పాఠశాల ఆవరణలో నాగరాజు నిర్మిస్తున్న ఒక షెడ్డు నిర్మాణానికి ఆయన ప్రారంభోత్సవం చేసారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, నిఘంటువులను బహుకరించారు. తదం తరం విద్యార్థులకు అన్నదానం చేసారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ.. సమాజంలో తనకు ఒక మంచి స్థానాన్ని కల్పించిన ఈ పాఠశాల అభివృద్ధికి జీవితాంతం చేయూతనిస్తానన్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ఆదుకోవడం సామాజిక బాధ్యత గా భావించి, విశ్రాంత ఉద్యోగులు తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మీనా కుమారి మాట్లాడుతూ.. పాఠశాలకు సంబంధించిన ప్రతి అవసరాన్ని దశల వారీగా నాగరాజు సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. పూర్వవిద్యార్థి నాగరాజు చేస్తున్న కృషిని, పూర్వ విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని, పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సెంట్రల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ బి. రాజేశ్వరరావు, ఉపాధ్యా యులు సీతారామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్టైఫండ్ పెంచాలని కోరుతూ జూనియర్ వైద్యులు నిరసన




**కాకినాడ బ్యూరో, 17 ఆగస్ట 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** స్టైఫండ్ పెంచాలని కోరుతూ జూనియర్ వైద్యులు నిరసన వ్యక్తం చేసారు. సోమవారం ఆర్ఎంసిపిజి హాస్టల్నుంచి కొండయ్య పాలెం బ్రిడ్జి, మిలటరీ రోడ్డు మీదుగా భానుగుడి వరకు ద్విచక్ర వాహనాలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భానుగుడి జంక్షన్ లో మానవ హారం నిర్వహించారు. అనంతరం తమ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ నినూత్న రీతిలో పాటలు పాడుతూ ఫ్లాష్ మ్యాబ్ చేసారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యులు సంఘం ఉపాధ్యక్షులు కే. రమేష్ మాట్లాడుతూ 2022,2024 సంవత్సరాలలో స్టైఫండ్ పెంచారాని,2026 లో 15 శాతం పెంచాలని ప్రభుత్వం కు విజ్ఞప్తి చేసారు. ఖర్చులు పెరిగి జూనియర్ వైద్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆర్ఎంసీ జూనియర్ వైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ తనూజ మాట్లాడుతూ ఆసుపత్రి ల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. మహిళా జూనియర్ వైద్యులు 24 గంటలు పనిచేస్తున్నారని చెప్పారు. తాము ఎవ్వరికీ వ్యతిరేకం కాదని, కేవ లం సమస్య పరిష్కారానికి మాత్రమే విధులు బహిష్కరించాలని నిర్ణయించామని స్పష్టం చేసారు. ఆర్ఎంసి జూడ అధ్యక్షుడు అశ్విన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ దాసు తదితరులు మాట్లాడుతూ పక్కనే వున్న తెలంగాణ రాష్ట్రం తో పాటు, దేశంలో ఇతర రాష్ట్రాల్లో స్టైఫండ్ ఎక్కువగా ఇస్తున్నప్పటికీ, ఎ పి ప్రభుత్వం ఇవ్వడం ఆ విధంగా ఇవ్వడం లేదని అన్నారు. మొత్తం 900 మంది జూనియర్ వైద్యులు ఆసుపత్రిలో విధులు బహిష్కరించారు.

# ప్రతి ఫిర్యాదును పరిశీలించి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్





**కాకినాడ బ్యూరో, 17 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మొత్తం 38 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు 13, కుటుంబ కలహాలు 7, ఇతర విభాగాలకు చెందినవి 18 గా గుర్తించబడ్డాయి. ఈసందర్భంగా ఎస్పీసంబంధితస్టేషన్ పోలీస్ అధికారులను ఆదేశిస్తూ, ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి, తగిన పరిష్కారం చూపాలని వివరాలను జిల్లా పోలీసు కార్యా లయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్య మని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి నిబద్ధతతో పని చేస్తున్నారని తెలిపారు.


Union Bank of India
RSETI
యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ, గుంటూరు



మష్రూమ్ కల్టివేషన్ లో
ఉచిత శిక్షణ
1-9-2026 నుండి 11-9-2026 వరకు
గుంటూరు జిల్లాకి చెందిన గ్రామీణ ప్రాంత
నిరుద్యోగ యువతీ యువకులందరూ అర్హులే
వయస్సు 19 నుండి 50 సంవత్సరముల వరకు
శిక్షణ, భోజనం, వసతి పూర్తిగా ఉచితం
ఫోన్ : 0863 - 2336912
సెల్: 8125397953, 9700687696
డోర్ నెం. 14-1-14, హెడ్ పోస్టాఫీస్ రోడ్ దగ్గర,
ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్, కొత్తపేట, గుంటూరు - 522 001

Union Bank of India
RSETI
యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ, గుంటూరు



ఫొటోగ్రఫి & వీడియోగ్రఫి లో
ఉచిత శిక్షణ
16-09-2026 నుండి 1610-2026 వరకు
గుంటూర్లు జిల్లాకి చెందిన గ్రామీణ ప్రాంత
నిరుద్యోగ యువతీ యువకులందరూ అర్హులే
వయస్సు 19 నుండి 50 సంవత్సరముల వరకు
శిక్షణ, భోజనం, వసతి పూర్తిగా ఉచితం
ఫోన్ : 0863 - 2336912
సెల్: 8125397953, 9700687696
డోర్ నెం. 14-1-14, హెడ్ పోస్టాఫీస్ రోడ్ దగ్గర,
ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్, కొత్తపేట, గుంటూరు - 522 001

# కమలం కొత్త రూపు

13 మంది ఉపాధ్యక్షులు.. 16 మంది కార్యదర్శులు

ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు

జాబితాలో 18 మంది ఎంపీలు, 10 మంది మహిళలు

ఉపాధ్యక్షుల్లో పురందేశ్వరి, వసుంధర రాజే సింధియా, రాంమాధవ్ తదితరులకు చోటు

కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీకి ప్రధాన కార్యదర్శి పదవి

సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా బీఎల్ సంతోష్

పార్టీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయకు ఉద్వాసన

ఆయన స్థానంలో దీపక్ మస్కె

తేజస్వి సూర్య, డా. కె.లక్ష్మణ్ ఔట్

జాతీయ కోశాధికారిగా పీయూష్ గోయల్



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్, పంజాబ్ సహా పలు రాష్ట్రాల్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ తన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించింది. అందరూ ఊహించినట్లుగానే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లోని నాయకులకు పార్టీ అధినాయకత్వం ప్రాధాన్యత ఇచ్చింది. పార్టీ వ్యవహారాల నిర్వహణలో పార్టీ చీఫ్ నితిన్ నబిన్కు సహాయపడేందుకు అనుభవం, ఉత్సాహవంతుల కలయికతో కూడిన కార్యవర్గ సభ్యుల జాబితాను ప్రకటించింది. కొంతమంది పాత పరిచయస్తులను తిరిగి తీసుకురావడంతో పాటు వివిధ విభాగాలలో మార్పులు చేపట్టారు. ఈ జాబితాలో ముగ్గురు మాజీ ముఖ్య మంత్రులు, 18 మంది ఎంపీలు, 10 మంది మహిళలకు చోటు కల్పించారు. జాతీయ ప్రధాన కార్యదర్శుల జాబితాలో స్థానం పొందడం ద్వారా కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ రాజకీయాల్లో పునరాగమనం చేస్తున్నట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త రామా మాధవ్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటీ పురందేశ్వరికి కొత్త కార్యవర్గంలో ఉపాధ్యక్షపదవి దక్కింది. ఉపాధ్యక్షులుగా వసుంధర రాజే సింధి యా, తీరత్ సింగ్ రావత్, బైజయంత్ జై పాండా కూడా ఉన్నారు. 13 మంది ఉపాధ్యక్షులుగా, 8 మంది జాతీయ ఉప-ప్రధాన కార్యదర్శులుగా, 16 మంది కార్యదర్శులుగా, ట్రెజరర్గాగా పీయూ ష్ గోయెల్ నియమితులయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన వారిలో దాదాపు 40 శాతం మంది అట్టడుగు వర్గాలకు చెందిన వారు. అలాగే, దేశంలోని అన్ని ప్రధాన ప్రాంతాలకు చెందిన నాయకులకు ప్రాతినిధ్యం కల్పించేం దుకు కూడా పార్టీ ప్రయత్నిం చింది. 13 మంది ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలకు చోటు కల్పించారు. మొత్తం జాబితాలో 10 మంది మహిళలున్నారు.

### మాలవీయ, తేజస్వి సూర్య ఔట్

వరుస ఎన్నికలకు సన్నద్ధమవుతూ వివిధ రాష్ట్రాలు, సామాజికవర్గాలలో తన సంస్థాగత బలాన్ని పెంచుకునే దిశగా బీజేపీ అడు గులు వేస్తున్నది. ఈ తరుణంలో జాతీయ కార్యవర్గం నియామ కాలు జరిగాయి. ఈ కీలక మార్పులలో భాగంగా, పార్టీ ఐటీ సెల్ చీఫ్ గా అమిత్ మాలవీయ, బీజేపీ యువజన విభాగం అధ్యక్షు డిగా తేజస్వి సూర్యలను ఆయా పదవుల నుంచి తొలగించారు. ఐటీ, సోషల్ మీడియా విభాగాల ఆ తలను దీపక్ మస్కే చేపట్టనుండగా, భారతీయ జనతా యువ మో ర్చా (బీజేవైఎం) బాధ్య తలను హేమంగ్ జోషి ఉంచనున్నారు. ఇదే సమయంలో మహిళా మోర్చ అధ్యక్షుకాలుగా రూప్ కుమారి, ఓబీసీ చీఫ్ గా డాక్టర్ కే లక్ష్మణ్ స్థానంలో అమ-ర్పోల్ మౌర్య, కిసాన్ మోర్చ చీఫ్ గా బన్సీలాల్ గుర్దార్, ఎస్సీ మోర్చా చీఫ్ గా శివేష్ క మార్ రామ్, ఎస్టీ మోర్చా చీఫ్ గా మంగళం రావత్, మైనార్టీ మోర్చా చీఫ్ గా కున్వార్ బాసిత్ అలీ నియమితులయ్యారు.

### ఈశాన్య రాష్ట్రాలకు ప్రాధాన్యత

నాగాలాండ్ రాజ్యసభ ఎంపీ ఫాంగ్నాన్ కోన్యాక్, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ దేబ్లను జాతీయ ప్రధాన కార్యదర్శులుగా నియమించడం ద్వారా ఈశాన్య రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పించేం దుకు బీజేపీ ప్రయత్నించింది. ఈ జాబితాలో విద్యావేత లను, ఒక వైద్యుడిని కూడా పార్టీ చేర్చింది. జేఎన్యూలో మాజీ ఏబీవీపీ కార్యకర్త, ప్రస్తుతం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా ఉన్న డాక్టర్ స్వదేశ్ సింగ్ కొత్త బృందంలో జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు. క్యాన్సర్ నిపుణుడు మధుచంద్ర కర్ జాతీయ ఉపాధ్యక్షుడిగా, కర్ణాటకకు చెందిన ప్రొఫెసర్ ఎం. నాగరాజ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు.

# అప్పుడు అర్బన్ నక్సల్స్.... ఇప్పుడేమో దిమాగీ నక్సల్స్

ప్రధాని ఎర్రకోట్ ప్రసంగంలో ప్రస్తావనపై విమర్శలు

మండిపడుతున్న వివిధ రాజకీయ పార్టీల నేతలు




**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్రమోడీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎర్రకోట పై నుంచి దిమాగీ నక్సల్స్ అనే వ్యాఖ్యలు చేయడం ప్రతిపక్షాల్లో ఆగ్రహానికి కారణవ-ంవుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంలో ఉపయోగించిన దిమాగీ నక్సల్ పదంపై రాజకీయ వివాదం కొనసాగుతోంది. ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యపై కాంగ్రెస్, సీపీఐ, సమాజ్వాదీ తదితర ప్రతిపక్షాలు మండిపడ్డాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ.. మోదీ గతంలో తన రాజకీయ ప్రత్యర్థులను అర్బన్ నక్సల్స్ అని పిలిచారని, ఇప్పుడు దిమాగీ నక్సల్స్ అంటున్నారని విమర్శించారు. ఇది ప్రధాని నిరాశకు సంకేతమని అన్నారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు దిమాగీ నక్సల్స్ అంటే ఎవరో చెబుతూ సోషల్ మీడియా పోస్ట్ పెట్టారు. దీనికి కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం వ్యంగ్యంగా స్పందిస్తూ.. తాను 'దిమాగీ నక్సల్స్గా ఉండటానికి గర్విస్తున్నారని అన్నారు. రిజిజు ప్రకారం, దిమాగీ నక్సల్స్ అంటే.. మావోయిస్టులకు మద్దతు ఇస్తూ భారత రాజ్యాంగాన్ని తిరస్కరించే వారు, వేర్పాటువాదులకు మద్దతు ఇచ్చేవారు, ఆర్టికల్ 370కు మద్దతు ఇచ్చేవారు, దేశ ఈశాన్య ప్రాంతాన్ని భారతదేశం నుంచి వేరు చేయడానికి చికెన్ నెక్ను తెంచాలని కోరుకునేవారు అని అన్నారు. ఇప్పుడు దిమాగీ నక్సల్స్ అనే పదంపై సీపీఎం, కాక్రోచ్ జనతా పార్టీ సహా పలువురు కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఎర్రకోటపై నుంచి జాతిని ఉద్దేశిస్తూ ప్రసంగించిన ప్రధాని నరేంద్రమోడీ.. అడవుల్లో ఆయుధాలు పట్టుకుని పోరాడిన నక్సలైట్లను దాదాపుగా అంతం చేశామని చెప్పారు. అయి-ంతే మావోయిస్టు భావజాలంతో ఉన్న దిమాగీ నక్సల్స్ఇంకా అవకాశాల కోసం చూస్తున్నారని, హింస, అశాంతికి దారి తీసే ప్రయత్నాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలను అడ్డుకోవాలంటే అలాంటి వారిని గుర్తించి ఏకాకులు చేయాలని మోడీ అన్నారు. ఈ పదాన్ని ఉపయోగించడంపై సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ స్పందించారు. ఈ పదాన్ని ప్రభుత్వాన్ని విమర్శించే వారిని, జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టే వారిని ఉద్దేశించి చేశారని ఆయన అన్నారు. గతంలో బీజేపీ, ఆర్ఎస్-ఎస్లను విమర్శించే వారిని 'అర్బన్ నక్సల్స్'గా ముద్ర వేశారని, ఇప్పుడు ఇదే తరహాలో 'దిమాగీ నక్సల్స్' అనే కొత్త పదాన్ని తీసుకువచ్చారని బేబీ అన్నారు. మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నక్సలిజాన్ని అంతం చేశామని చెబుతున్న విధానంపై బేబీ ప్రశ్నలు లేవనెత్తారు. య-ంవకులు, యువతను పట్టుకుని న్యాయప్రక్రియ ముందు నిలబెట్టే బదులుగా ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదమని అభివర్ణించారు. వామపక్షాలు నక్సలిజాన్ని ఎప్పుడూ సమర్థించలేదని బేబీ స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, దిమాగీ నక్సల్స్ ఇప్పుడు రాజకీయ రచ్చకు దారి తీసింది.

# బెంగాల్ తారాపీఠ్ హోటల్లో మంటలు

మంటు క్షణాల్లో వ్యాపించడంతో ఏడుగురు మృతి

నిద్రలో ఉండగా తెల్లవారు జామున ప్రమాం

**కోల్కతా:** పశ్చిమ బెంగాల్ లోని బీర్భూమ్ జిల్లా తారాపీఠ్లో ఒక హోటల్లో మంటలు చెలరేగడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం తెల్లవారుజామున గ్రౌండ్ఫ్లోర్లోని హోటల్ రిసెప్షన్లో ఈ మంటలు మొదలయ్యాయి. క్షణాల్లోనే భవనమంతా వ్యాపించాయి. అప్పుడు అతిథులంతా నిద్రలో ఉన్నారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. ఓ నాలుగు అంతస్తుల హోటల్ భవనంలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ఏడుగురు సజీవ దహనం కాగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈరోజు తెల్లవారుజామున సుమారు 4 గంటల ప్రాంతంలో హోటల్ గ్రౌండ్ ఫ్లోర్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఏసీ యూనిట్లలో సాంకేతిక లోపం కారణంగా మంటలు వ్యాపించాయి. భారీగా మంటలు చెలరేగడంతో గ్రౌండ్ ఎ÷-లోర్ మె-ంత్తం క్షణాల్లోనే పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సహాయక బృందాలు.. స్థానికులతో కలిసి రక్షణ చర్యలు చేపట్టారు. ÷ర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసి మృతులను, గాయపడిన వారిని రాంపూర్హాట్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, బాధితులంతా ప్రసిద్ధ కాళీ ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులుగా తెలుస్తోంది. అగ్నిప్రమాద ఘటనపై కోల్కతాకు చెందిన ఓ బాధిత మహిళ అతిథి స్పందించారు. హోటల్ మొత్తం పొగతో నిండిపోయిందని, దాని వల్ల చాలా మంది తప్పించుకోలేక పోయారని తెలిపారు. అలాగే, పలువురు శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది పడ్డారని వెల్లడించారు. బయటకు వచ్చేందుకు దారీ కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హోటల్లో కనీస అగ్నిమాపక భద్రతా చర్యలు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేల్చారు. ÷ర్ అలారం కూడా పనిచేయలేదని పేర్కొన్నారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బీహార్ అశోక్ధామ్ ఆలయంలో తొక్కిసలాట

ఏడుగురు భక్తుల దుర్మరణం

**పాట్నా:** బిహార్లో విషాదం చోటుచేసుకుంది. లఖిసరాయ్ జిల్లాలోని అశోక్ధామ్ ఆలయంలో సోమవారం తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. శ్రావణమాసం సోమవారం కావడంతో ఈ శివాలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అయితే వారి మధ్యలో ఒక ఎలక్ట్రిక్ వైర్ తెగిపడిపోవడంతో ఒక్కసారిగా భయపడిపోయారు. షాక్ కొడుతుందనే ఆందోళనతో అక్కడినుంచి బయటకు పరిగెత్తే క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో గాయపడినవారిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీ దిగ్భ్రాం÷-రతి వ్యక్తంచేశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలు రూ.4 లక్షల పరిహారం ప్రకటించారు.భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి వచ్చారు. దానికి తగ్గట్టే మేం ఏర్పాట్లు చేశాం. భయాందోళన కారణంగా వారు పరిగెత్తడంతో బారికేడ్లు పడిపోయాయి. దాంతో ఒకరిపై ఒకరు పడిపోయారు. ఈ ఘటనకు ఎలక్ట్రిక్ వైర్ కారణంగా తెలుస్తోంది. ధ్రువీకరించుకున్న తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని లఖిసరాయ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు.

# బీహార్ ఆలయ తొక్కిసలాట ఘటన

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** బిహార్ లఖిసరాయ్లోని అశోక్ ధామ్ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతికి గురయ్యారు. తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు చేశారు. బిహార్లోని లఖిసరాయ్లో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. బాధితులకు స్థానిక యంత్రాంగం సహాయం అందిస్తోంది' అని ప్రధాని మోదీ అన్నారు. మరోవైపు, బాధితులకు బిహార్ ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించింది. ప్రమాదం గురించిన వివరాలను లఖిసరాయ్ జిల్లా మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు. శ్రావణ మాసం సందర్భంగా జలాభిషేకం చేసేందుకు వేలాది మంది భక్తులు అశోక్ ధామ్ ఆలయానికి చేరుకున్నట్లు తెలిపారు. దర్శనం కోసం మహిళలు, పురుషులు రెండు క్యూ లైన్లలో నిలబడి ఉండగా.. పురుషుల క్యూ లైన్కు సమీపంలో విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా కూలిపోయిందన్నారు. స్తంభానికి ఉన్నది కేబుల్ వైర్ అయినప్పటికీ.. విద్యుత్ వైర్ అనే పుకారు క్షణాల్లో వ్యాపించిందని పేర్కొన్నారు. దీంతో తొక్కిసలాట జరిగిందని తెలిపారు.

# సుప్రీంలో రాహుల్కు ఊరట

ఆదాయిని మించిన ఆస్తుల కేసులో విచారణ నిలిపివేత



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టులో కొనసాగుతున్న విచారణను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిలిపివేయాలని ఆదేశించింది. అలాగే ఈ కేసులో సీబీఐ, ఈడీ ఎలాంటి నివేదికను ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు సమర్పించకూడదని స్పష్టం చేసింది. రరాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్మాల్య బాగ్చి, వి. మోహనాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అలహాబాద్ హైకోర్టు ఇప్పటికే ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 20న చేపట్టనుంది. అయితే హైకోర్టు విచారణను తదుపరి ఆదేశాల వరకు వాయిదా వేయాలని తాజాగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ తమ దర్యాప్తు లేదా పరిశీలనకు సంబంధించిన ఎలాంటి నివేదికను హైకోర్టుకు సమర్పించకుండదని పేర్కొంది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ వ్యవహారం అలహాబాద్ హైకోర్టుకు వెళ్లింది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను పరిశీలించాలని సీబీఐ, ఈడీకి హైకోర్టు గతంలో సూచించింది. ఈ ఆదేశాలను రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అంతేకాకుండా ఈ కేసు విచారణను అలహాబాద్ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రత్యేక పిటిషన్ కూడా దాఖలు చేశారు.

# విద్యార్థులను కలవండి..చర్చించండి

జార్ఖండ్ సిఎం సోరెన్కు రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ:** జార్ఖండ్లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను స్వయంగా కలిసి వారి సమస్యలను వినాలని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ను కోరారు. ఈ మేరకు ఆగస్టు 14న సోరెన్కు రాహుల్ గాంధీ లేఖ రాశారు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , జార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నిర్వహించిన నియామక పరీక్షల్లో అవకతవకలు, ప్రశ్నపత్రాల లీక్, నియామక పక్రియలో పారదర్శకత లోపించిందంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. రాంచీలో కొనసాగుతున్న ఈ నిరసనలు సోమవారం నాటికి 24వ రోజుకు చేరుకున్నాయి. విద్యార్థుల ఆందోళన ఇప్పటివరకు శాంతియుతంగానే సాగుతోందని, వారి డిమాండ్లు న్యాయమైనవని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా ప్రశ్నపత్రాల లీకులు, విద్యా వ్యవస్థలో అవకతవకలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. జార్ఖండ్లోని పరిస్థితి మరింత తీవ్రతరం కాకుండా చూడటానికి ముఖ్యమంత్రి స్వయంగా విద్యార్థులను కలిసి వారి ఆందోళనలను వినాలి. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి' అని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు.

# ఎన్టిఏ తప్పులకు విద్యార్థుల మూల్యం

సోషియాలజీ, ఇంగ్లీష్ పరీక్షల రద్దు దారుణం.. మండిపడ్డ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీసీ-నెట్ పరీక్షలో సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ పరీక్షలను రద్దు చేసి సెప్టెంబర్లో మళ్లీ నిర్వహించాలని ఎన్టీఏ నిర్ణయించడంపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఎన్టీఏ తప్పులకు వేలాది మంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. 'మోదీజీ.. మీ ఎన్టీఏ ఏం చేసిందో చూడండి. జూన్ 22 నుంచి 30 వరకు సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ-నెట్ పరీక్షలు జరిగాయి. దాదాపు రెండు నెలల తర్వాత ప్రశ్నపత్రాల్లో లోపాలు, గత ప్రశ్నల పునరావృతం కారణంగా ఈ మూడు పరీక్షలను ఎన్టీఏ రద్దు చేసింది. ఎన్టీఏ నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన వేలాది మంది అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం, ఫీజులు చెల్లించడం, దూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు ప్రయాణించాల్సి వస్తోంది. తప్పు చేసింది ఎన్టీఏ.. కానీ, శిక్ష అనుభవించేది మాత్రం విద్యార్థులా?' అని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షా వ్యవస్థ విద్యార్థులను దోపిడీ చేసే వ్యవస్థగా మారిందని రాహుల్ ఆరోపించారు. దేశంలో సరైన పరీక్షా వ్యవస్థ లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్రాజ్లలో ఇదే విషయాన్ని ప్రస్తావించానన్నారు. 'ఇది విద్యా వ్యవస్థ కాదు.. డబ్బు, కాలం, మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని తీసుకుని చివరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వ్యవస్థగా మారింది' అని రాహుల్ విమర్శలు గుప్పించారు. యూజీసీ-నెట్ ప్రశ్నపత్రాలు పరీక్షకు ముందే లీకయ్యాయా? అని రాహుల్ గాంధీ సందేహం వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు ఎన్టీఏ ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారాయన. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మొదటి అడుగు మాత్రమేనన్న రాహుల్ గాంధీ.. ఎన్టీఏ అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'సెప్టెంబర్లో మళ్లీ పరీక్ష రాయనున్న ప్రతి విద్యార్థికి చెబుతున్నా.. మీరు సమస్య కాదు. పరీక్షను నిర్వహించలేని వ్యవస్థను ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్మించింది. ఆ వ్యవస్థ చేసిన తప్పులకు ఇప్పుడు విద్యార్థులనే బాధ్యులుగా చేస్తోంది. మీ విలువైన సంవత్సరాలు వృథా అవుతున్నాయి. దీనిపై మోదీ సమాధానం చెప్పే వరకు మేము ప్రశ్నిస్తూనే ఉంటాం' అని రాహుల్ గాంధీ అన్నారు.

# అమెరికా గగనతలంలో తప్పిన ముప్పు

ఢీకొనేంతగా దగ్గరకు వెళ్లిన రెండు విమానాలు

ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ చాకచక్యంతో ప్రయాణికులు సేఫ్


**న్యూయార్క్:** ఆకాశంలో అమెరికన్ ఎయిర్లైన్స్కు చెందిన రెండు విమానాలకు పెను ప్రమాదం తప్పింది. రెండింటికి ఒకటే నంబర్ ఉండటంతో అవి ఒకే మార్గంలోకి వచ్చి దాదాపు ఢీకొన్నంత పని అయ్యింది. అయితే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. అమెరికాలోని ఆరిజోనా రాష్ట్రం ఫీనిక్స్ ప్రాంతంలో అమెరికన్ ఎయిర్లైన్స్కు చెందిన రెండు విమానాలు గాల్లో ఎదురెదురుగా వచ్చాయి. ఫీనిక్స్ స్కైహార్బర్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన జరిగింది. అందులో ఒక బోయింగ్ విమానం షికాగో నుంచి వస్తుండగా.. మరో విమానం అప్పుడే ఫీనిక్స్ నుంచి బయల్దేరింది. రెండింటికి ఒకటే ÷÷-లట్ నంబర్ ఉండటం (అమెరికన్ 2482), ప్రతికూల వాతావరణంవల్ల షికాగో విమానం ఆలస్యం కావడం రెండు విమానాలు ఒకే లైన్లోకి రావడానికి కారణమయ్యాయి. వేర్వేరు మార్గాల్లో వెళ్లే విమానాలకు ఎయిర్లైన్స్ ఇలా ఒకే నంబర్ ఇవ్వడం సాధారణమే. అయితే ఒకే కాల్ సైన్ ఉన్న విమానాలు ఒకే సమయంలో ఒకే ప్రదేశంలో ఉండటం మాత్రం అరుదుగా జరుగుతుంది. షెడ్యూలింగ్ పొరపాటు కారణంగా ఇలాంటి ఘటన చోటుచేసుకుంది. అయితే ఈ అసాధారణ పరిస్థితిని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ గుర్తించారు. అరైవల్, డిపార్చర్లో ఉన్న విమానాలకు వెంటనే వేర్వేరు సూచనలు చేశారు. అరైవల్లో ఉన్న విమానాన్ని ఎక్కువ ఎత్తు తీసుకోమని, డిపార్చర్లో ఉన్న విమానాన్ని తక్కువ ఎత్తులో ప్రయాణించమని సూచించారు. ఆ సూచనకు తగ్గట్టుగానే పైలట్లు తమతమ మార్గాలను మార్చుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. తాను 25 ఏళ్లుగా ఈ విధులు నిర్వర్తిస్తున్నానని, ఇలాంటి పరిస్థితి ఎన్నడూ చూడలేదని కంట్రోలర్ చెప్పారు. అయితే ఈ భద్రతాలోపంపై దర్యాప్తు జరుగుతున్నది.

# భారత బౌలర్ల ధాటికి లంక తడబాటు

## సుతార్, జడేజా స్పిన్ ధాటికి లంక విలవిల.. భారత్‌కు 178 పరుగుల ఆధిక్యం



గాలేలో శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో భారత జట్టు పట్టు బిగించింది. యువ స్పిన్నర్ మానవ్ సుతార్, సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా స్పిన్ మాయాజాలంతో మూడో రోజు శ్రీలంకను తొలి ఇన్నింగ్స్‌లో 284 పరుగులకే ఆలౌట్ చేసింది. దీంతో భారత్‌కు 178 పరుగుల కీలక ఆధిక్యం లభించింది. సోనల్ దినూష (100) అద్భుతమైన సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా జట్టును ఆదుకోలేకపోయాడు. వర్షం కారణంగా సోమవారం ఆటను ముందుగానే నిలిపివేశారు. అంతకుముందు, ఉదయం 462 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను ముగించిన భారత్, బౌలింగ్‌లోనూ ఆది నుంచే ఆధిపత్యం ప్రదర్శించింది. మహమ్మద్ సిరాజ్ తాను వేసిన రెండో బంతికే ఓపెనర్ మదుష్కను డకౌట్ చేశాడు. ఆ తర్వాత స్పిన్నర్లు రంగంలోకి దిగారు. ఈ పర్యటనపై భారీ అంచనాలతో వచ్చిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్, తాను వేసిన తొలి బంతికే దినేశ్ చండీమల్‌ను ఔట్ చేసి సత్తా చాటాడు. పదునైన బంతులతో టర్న్, బౌన్స్ రాబట్టిన సుతార్ మొత్తం 4 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు రవీంద్ర జడేజా 3 వికెట్లతో రాణించి, టెస్టు క్రికెట్‌లో 350 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. కుల్దీప్, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ తలో వికెట్ పంచుకున్నారు. ఒక దశలో 90 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి శ్రీలంక ఫాలోఆన్ ముంగిట నిలిచింది. ఈ క్లిష్ట సమయంలో సోనల్ దినూష, నిరోషన్ డిక్వెల్లా (80) అద్భుతంగా పోరాడారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 146 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. దాదాపు మూడేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి వచ్చిన డిక్వెల్లా అర్ధశతకంతో ఆకట్టుకోగా, దినూష తన అరంగేట్ర సెంచరీతో మెరిశాడు. అయితే, 80 పరుగులు చేసిన డిక్వెల్లాను ప్రసిద్ధ్ కృష్ణ ఔట్ చేయడంతో ఈ భాగస్వామ్యం విడిపోయింది. ఆ తర్వాత లంక ఇన్నింగ్స్ మళ్లీ పేకమేడలా కూలింది. చివరి 5 వికెట్లను కేవలం 50 పరుగుల తేడాతో కోల్పోయింది. దినూష శతకం పూర్తి చేసుకున్న వెంటనే జడేజా అతడిని ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపడంతో శ్రీలంక ఇన్నింగ్స్‌కు తెరపడింది.




# రవీంద్ర జడేజా అరుదైన ఘనత

### తొలి భారత లెఫ్ట్ ఆర్మ్ బౌలర్‌గా సరికొత్త చరిత్ర

టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా తన సుదీర్ఘ టెస్ట్ కెరీర్‌లో మరో అద్భుతమైన మైలురాయిని అందుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో 350 వికెట్లు పడగొట్టిన తొలి భారత లెఫ్ట్ ఆర్మ్ బౌలర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. శ్రీలంకతో గాలే వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో ఈ ఘనత సాధించాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టుకు దూరంగా ఉన్న జడేజా, ఈ మ్యాచ్‌తో పునరాగమనం చేసి వెంటనే తనదైన ముద్ర వేశాడు. సోమవారం, మ్యాచ్ మూడో రోజు ఆటలో భాగంగా శ్రీలంక ఆల్ రౌండర్ కేశర నువంతను ఔట్ చేయడం ద్వారా జడేజా ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. జడేజా వేసిన బంతిని నువంత కవర్స్ వైపు బలంగా కొట్టగా, అది సిల్లీ పాయింట్‌లో ఉన్న యశస్వి జైస్వాల్ తొడకు తగిలి గాల్లోకి లేచింది. సమీపంలోనే ఉన్న శుభ్‌మన్ గిల్ చాకచక్యంగా క్యాచ్ అందుకోవడంతో జడేజా 350వ వికెట్ పూర్తయింది. ఈ మైలురాయితో, టెస్టుల్లో 350 వికెట్లు తీసిన ఐదో భారత బౌలర్‌గా జడేజా నిలిచాడు. అతని కంటే ముందు దిగ్గజాలు అనిల్ కుంబ్లే (619), రవిచంద్రన్ అశ్విన్ (537), కపిల్ దేవ్ (434), హర్భజన్ సింగ్ (417) మాత్రమే ఈ జాబితాలో ఉన్నారు. ఇప్పటివరకు భారత లెఫ్ట్ ఆర్మ్ బౌలర్లలో జహీర్ ఖాన్ (311 వికెట్లు) పేరిట ఉన్న రికార్డును జడేజా అధిగమించాడు. అంతేకాకుండా, ప్రపంచ క్రికెట్‌లోనూ జడేజా అత్యంత అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. టెస్టుల్లో 4,000కు పైగా పరుగులు, 350కి పైగా వికెట్లు తీసిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డును కపిల్ దేవ్, ఇయాన్ బోథమ్, డేనియల్ వెటోరి మాత్రమే సాధించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఘనత సాధించిన మూడో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ కూడా జడేజానే కావడం విశేషం.

# ‘ద హండ్రెడ్’ విజేత మాంచెస్టర్ సూపర్ జెయింట్స్..

### తొలి సీజన్‌లోనే సత్తా చాటిన గోయెంకా జట్టు




క్రికెట్ అభిమానులను ఎంతగానో అలరించిన ‘ద హండ్రెడ్’ ఆరో ఎడిషన్ నిన్న అట్టహాసంగా ముగిసింది. పురుషుల విభాగంలో మాంచెస్టర్ సూపర్ జెయింట్స్ (ఎంఎస్‌జీ) తమ తొలి టైటిల్‌ను కైవసం చేసుకుంది. లండన్‌లోని చారిత్రక లార్డ్స్ మైదానం వేదికగా జరిగిన పురుషుల ఫైనల్‌లో మాంచెస్టర్ జట్టు, ట్రెంట్ రాకెట్స్‌పై 5 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ట్రెంట్ రాకెట్స్ జట్టు నిర్ణీత బంతుల్లో 8 వికెట్ల నష్టానికి 158 పరుగులు చేసింది. అనంతరం 159 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మాంచెస్టర్ జట్టుకు ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 38 బంతుల్లోనే 72 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ చివరి ఓవర్లో ఉత్కంఠ తారస్థాయికి చేరింది. చివరి మూడు బంతుల్లో మూడు పరుగులు అవసరమైన దశలో లియామ్ డాసన్ అద్భుతమైన సిక్సర్ బాది జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ విజయం మాంచెస్టర్ జట్టు యజమాని, లక్నో సూపర్ జెయింట్స్ సహ యజమాని అయిన సంజీవ్ గోయెంకాకు ఎంతో ప్రత్యేకమైంది. ఒక క్రికెట్ ఫ్రాంచైజీ యజమానిగా ఆయనకు ఇదే తొలి మేజర్ టోర్నమెంట్ టైటిల్. ఈ గెలుపుపై ఆయన ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా ఆనందాన్ని పంచుకున్నారు. “మన తొలి సీజన్‌లోనే ఛాంపియన్లుగా నిలిచాం. లార్డ్స్‌లో ఇది మాకు గర్వకారణమైన క్షణం. ఇది జట్టు సమష్టి కృషి. టిమ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. నూర్ కీలక సమయాల్లో వికెట్లు తీశాడు. కెప్టెన్ జోస్ బట్లర్ జట్టును ముందుండి నడిపించాడు. మాకు మద్దతుగా నిలిచిన అభిమానులకు ధన్యవాదాలు. ఈ గెలుపు మీకోసమే” అని గోయెంకా పేర్కొన్నారు. గతంలో మాంచెస్టర్ ఒరిజినల్స్‌గా ఉన్న ఈ జట్టును ఈ ఏడాదే గోయెంకా కొనుగోలు చేసి, మాంచెస్టర్ సూపర్ జెయింట్స్‌గా పేరు మార్చారు. తొలి సీజన్‌లోనే టైటిల్ గెలవడంతో కెప్టెన్ జోస్ బట్లర్ కూడా భావోద్వేగానికి గురయ్యాడు. “గెలిచినందుకు ఆనందంగా ఉంది. అదే సమయంలో చివరి బంతుల వరకు టెన్షన్ పడటం, చివరికి విజయం దక్కడం కాస్త ఉపశమనంగా కూడా ఉంది. ట్రోఫీ గెలవడానికి వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలిచాం. ఈ విజయానికి మేము అర్హులం” అని బట్లర్ వ్యాఖ్యానించాడు.

# ఆసీస్ జట్టులో ప్రక్షాళన చేయాల్సిందే

### బంగ్లా చేతిలో ఓటమిపై పాంటింగ్ తీవ్ర వ్యాఖ్యలు

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో ప్రక్షాళన చేయాల్సిందేనని మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. స్వదేశంలో బంగ్లాదేశ్ చేతిలో డార్విన్ వేదికగా జరిగిన టెస్టులో ఆస్ట్రేలియా ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో పాంటింగ్ ఈ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. జట్టు బ్యాటింగ్ లైనప్‌లో వెంటనే మార్పులు చేసి, యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశాడు. ఈ ఓటమి అత్యంత అవమానకరమని, జట్టులో మార్పులు చేయడం అనివార్యమని తాను భావిస్తున్నట్లు తెలిపాడు. “సాధారణంగా జట్టులో మార్పులు చేయాలని కోరుకునే వారిలో నేను చివరివాడిని. ఒక కెప్టెన్‌గా లేదా ఆటగాడిగా జట్టును కలిపి ఉంచడానికే ప్రాధాన్యత ఇస్తాను. కానీ, పరిస్థితులు చేయి దాటినప్పుడు మార్పుల గురించి మాట్లాడక తప్పదు. జట్టు ప్రదర్శన చూశాక, మార్పులు చేయడం సరైనదనిపిస్తోంది. కొత్త ఓపెనర్‌ను, నంబర్ 3 స్థానంలో మరో ఆటగాడిని తీసుకురావడం ద్వారా జట్టు పెద్దగా నష్టపోయేదేమీ లేదు. ఈ ప్రక్షాళన కచ్చితంగా జరగాలి” అని పాంటింగ్ ఛానల్ 7తో మాట్లాడుతూ వివరించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఆదివారం ముగిసిన ఈ టెస్టులో బంగ్లాదేశ్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియాను తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా బౌలర్ హసన్ మహమూద్ (6 వికెట్లు) దెబ్బకు 198 పరుగులకే కుప్పకూల్చింది. అనంతరం బంగ్లాదేశ్, తంజీద్ హసన్ తమీమ్ (101) అద్భుత సెంచరీతో 426 పరుగుల భారీ స్కోరు సాధించి 228 పరుగుల ఆధిక్యం సంపాదించింది. రెండో ఇన్నింగ్స్‌లో కామెరాన్ గ్రీన్ (104) ఒంటరి పోరాటం చేసినా, ఆసీస్ 284 పరుగులకే ఆలౌట్ అయింది. 57 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని బంగ్లాదేశ్ ఒకే వికెట్ కోల్పోయి ఛేదించి 9 వికెట్ల తేడాతో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది.




# ఇంగ్లాండ్ చేతిలో భారత్‌కు ఓటమి

2026 హాకీ వరల్డ్‌కప్‌లో భారత్ పురుషుల జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. పూల్ డీలో భాగంగా సోమవారం ఇంగ్లాండ్?తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్?లో భారత్ 4-2 తేడాతో ఓడిపోయింది. దీంతో రెండో రౌండ్‌కు భారత్? అర్హత సాధించాలంటే తదుపరి పాకిస్థాన్‌పై మ్యాచ్?లో తప్పక నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ వేల్స్?పై ఇంగ్లాండ్ గెలిస్తే, పాక్?తో మ్యాచ్?ను డ్రా చేసుకున్నా సరిపోతుంది. పూల్ స్టేజ్?లో భాగంగా ఆమ్‌స్టల్‌వీన్‌లోని వాగ్నర్ హాకీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ ? ఉత్కంఠభరితంగా సాగింది. తొలి క్వార్టర్‌లో ఇంగ్లాండ్ జట్టు ప్రారంభంలోనే ఒక గోల్ చేసి 1-0 ఆధిక్యాన్ని సాధించింది. అయితే, రెండో క్వార్టర్‌లో భారత్ అద్భుతంగా పుంజుకుంది. ఏకంగా రెండు గోల్స్ సాధించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్ ద్వారా ఒక గోల్ చేయగా, అదే క్వార్టర్‌లో దిల్‌ప్రీత్ సింగ్ మరో గోల్ చేసి భారత్‌కు 2-1 ఆధిక్యాన్ని అందించారు. అయితే మూడో క్వార్టర్‌లో ప్రత్యర్థి ఇంగ్లాండ్ జట్టు బలంగా పుంజుకుంది. ఆ జట్టు కొంతసేపటికే భారత్? స్కోరును సమం చేసింది. అంతేకాకుండా అదే దూకుడును ప్రదర్శించడంతో 3-2తో లీడ్?లోకి దూసుకెళ్లింది. నాలుగో క్వార్టర్‌లో భారత్‌కు కోలుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. అదే ఊపులో ఉన్న ఇంగ్లాండ్ ఇంకో గోల్ చేసి తమ ఆధిక్యాన్ని 4- 2కు పెంచుకుంది. ఇంగ్లాండ్ తరఫున స్టువర్ట్ రష్‌మెర్, హెన్రీ క్రాఫ్ట్, నికోలస్ బండూరక్ చివరి మూడు గోల్స్ సాధించారు. చివరి నిమిషాల్లో భారత్ పోరాట పటిమను ప్రదర్శించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో మ్యాచ్ 4- 2తో ముగిసింది. ఇక ఈ టోర్నీలో భారత్ తమ మూడో మ్యాచ్? పాకిస్థాన్?తో ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ ఆగస్టు 19న ఉండనుంది. కాగా, ఈ మ్యాచ్ ఆరంభమైన తీరు చూస్తే భారత్ సరికొత్త చరిత్ర సృష్టించేలాగే కనిపించింది. ఎందుకంటే 1994 నుంచి ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్‌ను భారత్ ఓడించలేదు. ఈ మ్యాచ్?లో గెలుపు పక్కా అనుకున్నారంతా. కానీ అసలైన సమయంలో ఇంగ్లాండ్ పుంజుకోవడంతో టీమ్‌ఇండియాకు ఓటమి తప్పలేదు. అయితే పారిస్ ఒలింపిక్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో మాత్రం ఇంగ్లాండ్‌ను టీమ్‌ఇండియా ఓడించింది. ఇరుజట్లు కూడా తమ ప్రారంభ మ్యాచ్‌లలో విజయం సాధించి రెండో గేమ్?లో అడుగుపెట్టాయి. భారత్ తమ తొలి మ్యాచ్?లో వేల్స్‌ను 3-1తో ఓడించి (ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ చేశాడు) ప్రపంచ కప్?లో శుభారంభం చేసింది. మరోవైపు పాకిస్థాన్‌ను 4- 1 తేడాతో ఇంగ్లాండ్ ఓడించింది. దీంతో గ్రూప్ డీలో ఇంగ్లాండ్? టాప్?లో కొనసాగుతోంది. రెండు మ్యాచ్?లు ఆడగా, రెండింట్లోనూ విజయం సాధించిన ఆ జట్టు 6 పాయింట్లతో టాప్?లో ఉంది. రెండింట ఒకదాంట్లో నెగ్గిన భారత్ (3 పాయింట్లు) రెండో ప్లేస్?లో ఉంది. ఆ తర్వాత ఒక్కో పాయింట్?తో వేల్స్, పాకిస్థాన్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే పట్టికలో టాప్ 2లో నిలిచిన జట్లు మాత్రమే తదుపరి దశకు చేరుకుంటాయి.



# డిసి ఆద్యంతం అద్భుతంగా ఉంది

## నటుడు మహేశ్ బాబు రివ్యూ


లోకేశ్ కనగరాజ్, వామికా గబ్బి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'డీసీ' ఇటీవల విడుదలైన ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా స్టార్ హీరో మహేశ్ బాబు 'డీసీ' చిత్రానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా తన రివ్యూ ఇచ్చారు. చాలా వినూత్నమైన, అద్భుతమైన చిత్రం. చాలా బాగుంది. ప్రతి అంశం నచ్చింది. ఈ సినిమా కోసం వర్క్ చేసిన వారందరికీ అభినందనలని పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్‌ను దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ రీషేర్ చేస్తూ మహేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 'మీ పోస్ట్ నిజంగా చాలా సంతోషాన్నిచ్చింది. మీరు డీసీని చూడటం, దీన్ని అభినందించడం చాలా ప్రత్యేకంగా అనిపిస్తోంది. మీ ప్రేమకు, కామెంట్స్‌కు ధన్యవాదాలు' అని రిప్లై ఇచ్చారు. దర్శకుడిగా తనదైన ముద్రవేసిన లోకేశ్ కనగరాజ్‌లో నటుడు కూడా ఉన్నారు. పలు చిత్రాల్లో ఆయన తళుక్కున మెరిశారు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రమే 'డీసీ'. ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. 'డీసీ' చూశాను. సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని తప్పకుండా చూడాలి. చిత్రబృందానికి అభినందనలు. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ చాలా గొప్పగా తీశారు. అనిరుధ్ నిజంగా అద్భుతం చేశారు. లోకేశ్ కనగరాజ్ హీరో పాత్రలో ఒదిగిపోయారని అల్లు అర్జున్ ప్రశంసించారు.




# చిరంజీవి పాత్రను ఎలివేట్ చేసేలా బాబీ సినిమా

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ మూవీకి సంబంధించిన తాజా అప్‌డేట్ ఇప్పుడు మెగా అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. భారీ యాక్షన్ షెడ్యూల్‌లో భాగంగా కీలకమైన పోరాట సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్,లక్ష్మణ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఫైటర్లతో ఈ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. సినిమాలో యాక్షన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉండటంతో ఈ సన్నివేశాలను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి అభిమానులను ఆకట్టుకునేలా యాక్షన్ ఎపిసోడ్స్‌ను డిజైన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక ఈ సినిమా నుంచి మరో క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న యాక్షన్ షెడ్యూల్ పూర్తయిన తర్వాత వచ్చే వారం నుంచి స్పెషల్ సాంగ్ షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ పాటలో చిరంజీవి పూర్తిగా స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారట. ఈ స్పెషల్ సాంగ్ కోసం మెగాస్టార్ లుక్‌ను ఇప్పటికే లాక్ చేసినట్లు సమాచారం. చిరంజీవి ఎనర్జీకి తగ్గట్టుగా పాటను డిజైన్ చేస్తున్నారని, తెరపై ఆయన స్టైలిష్ అవతార్ అభిమానులను మెస్మరైజ్ చేయడం ఖాయమని చిత్ర వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో చిరంజీవి పాత్రను దర్శకుడు బాబీ చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. మెగాస్టార్ పాత్రలో పలు రకాల వేరియేషన్స్ ఉంటాయని సమాచారం. ఇప్పటివరకు చిరంజీవిని చూడని ఓ కొత్త కోణంలో ప్రేక్షకులకు చూపించాలనే ఉద్దేశంతో బాబీ ఈ కథను సిద్ధం చేసినట్లు టాక్. అదే సమయంలో సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్‌కు కూడా పెద్దపీట వేస్తున్నట్లు తెలుస్తోంది. యాక్షన్, ఎమోషన్, ఫ్యామిలీ డ్రామాతో పాటు చిరంజీవి స్టైల్, కామెడీ, మాస్ ఎలిమెంట్స్‌ను మేళవించి కథను రూపొందిస్తున్నట్లు సమాచారం.

# గోగితా చిక్వాడ్జే దర్శకత్వంలో.. వారణాసి మేకింగ్ వీడియో



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి స్టార్ కాస్ట్‌తో తెరకెక్కుతున్న ఈ గ్లోబల్ అడ్వెంచర్‌పై రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్‌పై ఓ ఇంట్రెస్టింగ్ విషయం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజమౌళితో పాటు మరో దర్శకుడు కూడా 'వారణాసి' ప్రాజెక్ట్‌లో భాగమయ్యారనే వార్త ఆసక్తిని పెంచుతోంది. అయితే ఆయన ప్రధాన సినిమాకు దర్శకత్వం వహించడం లేదు. 'వారణాసి' ఎలా రూపుదిద్దుకుంటోంది? రాజమౌళి టీమ్ ఎలాంటి కష్టపడుతోంది? నటీనటులు ఎలాంటి వర్క్‌షాప్స్‌కు హాజరయ్యారు? భారీ సెట్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ఎలా తెరకెక్కుతున్నాయి? వంటి అంశాలను చూపించే ప్రత్యేక మేకింగ్ డాక్యుమెంటరీని రూపొందించే బాధ్యతను ఆయన తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేకింగ్ డాక్యుమెంటరీ కోసం జార్జియాకు చెందిన దర్శకుడు గోగితా చిక్వాడ్జేను ఎంపిక చేసినట్లు సమాచారం. డాక్యుమెంటరీ చిత్రీకరణలో అనుభవం ఉన్న ఆయన.. 'వారణాసి' ప్రీ-ప్రొడక్షన్ దశ నుంచే తన కెమెరాలతో ఈ ప్రయాణాన్ని రికార్డ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నటీనటుల వర్క్‌షాప్స్, పాత్రల కోసం వారు చేస్తున్న ప్రత్యేక శిక్షణ, భారీ సెట్స్ నిర్మాణం, షూటింగ్ పక్రియ, యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ వంటి అనేక కీలక అంశాలను ఈ డాక్యుమెంటరీలో చూపించనున్నట్లు సమాచారం. సాధారణంగా సినిమా విడుదలకు ముందు లేదా షూటింగ్ చివరి దశలో మేకింగ్ వీడియోలను రూపొందిస్తుంటారు. కానీ 'వారణాసి' విషయంలో మాత్రం సినిమా రూపకల్పన ప్రారంభమైనప్పటి నుంచే మేకింగ్‌ను డాక్యుమెంట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో రాజమౌళి ఆలోచనా విధానం, ప్రీ-ప్రొడక్షన్‌లో ఆయన చేసే ప్లానింగ్, నటీనటుల ప్రిపరేషన్, భారీ స్థాయిలో విజువల్స్‌ను రూపొందించే విధానం వంటి విషయాలను ప్రేక్షకులు మరింత దగ్గరగా చూసే అవకాశం ఉంటుంది. రాజమౌళి సినిమాల మేకింగ్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. 'బాహుబలి' చిత్రానికి సంబంధించిన మేకింగ్ కంటెంట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే 'ఆర్ఆర్ఆర్'కు సంబంధించిన మేకింగ్ వీడియోలు, షూటింగ్ విశేషాలు కూడా సోషల్ మీడియాలో భారీగా వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో 'వారణాసి' మేకింగ్ డాక్యుమెంటరీని మరింత భారీ స్థాయిలో రూపొందిస్తు న్నట్లు తెలుస్తోంది. సినిమా వెనుక ఉన్న అసలు శ్రమను, రాజమౌళి విజన్‌ను, అంతర్జాతీయ స్థాయిలో ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్న విధానాన్ని ఇందులో చూపించనున్నట్లు సమాచారం. 'వారణాసి' కేవలం భారతీయ మార్కెట్‌ను మాత్రమే కాకుండా అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్న సినిమా కావడంతో.. మేకింగ్ డాక్యుమెంటరీకి కూడా గ్లోబల్ స్థాయిలో మంచి డిమాండ్ ఏర్పడే అవకాశం ఉందని చిత్ర వర్గాలు భావిస్తున్నట్లు టాక్. సినిమా డిజిటల్ హక్కులతో పాటు మేకింగ్ డాక్యుమెంటరీని కూడా ప్యాకేజీలో భాగంగా చేసే ఆలోచనపై చర్చలు జరుగుతున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.




# పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తున్న విశ్వనాథ్ అండ్ సన్స్

సూర్య హీరోగా నటించిన తాజా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్' తెలంగాణ బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకెళ్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ సినిమా.. తొలి వీకెండ్‌లోనూ అదే జోరును కొనసాగించింది. ముఖ్యంగా నైజాం ఏరియాలో ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. వీకెండ్‌లో భాగంగా ఆదివారం మూడో రోజు నైజాం ప్రాంతంలో 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ. 5.2 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. దీంతో తొలి మూడు రోజుల్లో నైజాంలో ఈ సినిమా మొత్తం రూ.14 కోట్ల గ్రాస్ మార్కును అందుకుంది. మొదటి మూడు రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు రావడం సినిమాపై ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. దేశవ్యాప్తంగా ఈ చిత్రానికి అత్యుత్తమంగా స్పందించిన ప్రాంతంగా నైజాం నిలిచినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. వీకెండ్‌లో భారీ వసూళ్లు సాధించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. సోమవారం నాటికి జీఎస్టీ మినహాయించి బ్రేక్ ఈవెన్ టా÷-గ్ర్ట÷ట్‌ను అందుకునే అవకాశం ఉందని సమాచారం. ఇదే జోరు వర్కింగ్ డేస్‌లోనూ కొనసాగితే నైజాం డిస్ట్రిబ్యూటర్లకు మంచి లాభాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథ, సూర్య నటన, వెంకీ అట్లూరి దర్శకత్వం సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తున్నాయి. విడుదలకు ముందు ఉన్న అంచనాలకు తగ్గట్టుగానే సినిమా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంటోంది. దీంతో రోజురోజుకూ థియేటర్లలో ఆక్యుపెన్సీ పెరుగుతున్నట్లు తెలుస్తోంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సూర్యకు జోడీగా మమితా బైజు నటించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. మొత్తానికి తొలి మూడు రోజుల్లోనే నైజాంలో రూ.14 కోట్ల గ్రాస్ సాధించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. రాబోయే రోజుల్లో ఎలాంటి వసూళ్లను నమోదు చేస్తుందో చూడాలి.



# అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుంది మరి!

ఒకప్పుడు మీనా .. రంభ .. నగ్మా వంటి బొద్దుగా ఉన్న బ్యూటీలు తెలుగు తెరను ఒక ఊపు ఊపేశారు. స్టార్ హీరోలతో కలిసి వరుస విజయాలను అందుకుంటూ, తమ కెరియర్ ను పరుగులు తీయించారు. అలా కాస్త బొద్దుగా కనిపిస్తూ .. క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ తో ఈ మధ్య కాలంలో యూత్ ను ఆకట్టుకున్న బ్యూటీగా రితికా నాయక్ కనిపిస్తుంది. 'మిరాయ్' సినిమాలో ఈ సుందరిని చూసిన కుర్రాళ్లు, థియేటర్స్ దగ్గరే మనసులు పోగొట్టుకున్నారు. ఈ ముద్దుగుమ్మ నెలకో సినిమా చేస్తే బాగుండునే అనుకున్నారు. కానీ 'మిరాయ్' మాదిరిగానే తనకి బాగా నచ్చే కంటెంట్ కోసం రితికా ఎదురుచూస్తూ వచ్చిందనే విషయం, 'కొరియన్ కనకరాజు' రిలీజ్ తరువాతనే అర్థమవుతోంది. రీసెంటుగా విడుదలైన ఈ సినిమా, అనూహ్యమైన రెస్పాన్స్ ను అందుకుంది. కొంత కాలంగా అసంతృప్తిగా ఉన్న వరుణ్ తేజ్ కి ఈ సినిమా ఫలితం ఊరటను ఇచ్చింది .. కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ సినిమాలోను నటన పరంగా .. గ్లామర్ పరంగా రితికా మంచి మార్కులు కొట్టేసింది. అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుందని అనిపించింది. కొంత కాలంగా టాలీవుడ్ లో హీరోయిన్స్ వైపు నుంచి సందడి తగ్గిందనే చెప్పాలి. ఒకటి రెండు సినిమాలు చేసుకుపోతున్నారే తప్ప, నిలకడగా ఎవరూ సక్సెస్ లు సాధించలేకపోతున్నారు. టాప్ త్రీ .. టాప్ 5 అంటూ గతంలో మాదిరిగా ఒక జాబితా చూసుకుంటే, ఎవరూ కనిపించని ఒక గందరగోళం ఉంది. అలాంటి పరిస్థితుల్లో మరో భారీ హిట్ ను అందుకున్న రితికా, మరిన్ని అవకాశాలతో బిజీ అవుతుందేమో చూడాలి.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342